హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.peoplesnews.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 200 ఆదివారం, మార్చి 30, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

విలేకరులు కావలెను

పీపుల్స్ న్యూస్ దినపత్రిక

9866330400



విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం

హిమాచల్ నుంచి

## విద్యుత్ కొనుగోళ్లు

**సిమ్లా,మార్చి29:** తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభు త్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమా చల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రభుత్వం ఎంవోయూ కుదు ర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

# భారత్ సాయం అందచేత

**న్యూఢిల్లీ,మార్చి29:** మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి




సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారంణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయ కచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకఒపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి.

హైదరాబాద్‌లో లింక్

## రోడ్ల నిర్మాణం

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 29:** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

రవీంద్రభారతిలో ఉగాది పురస్కారాలు


## అందచేయనున్న ప్రభుత్వం

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవ్నర్, సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి29 :** విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సిఎం రేవంత్ రెడ్డి అందచేయ నున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేంవత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీలో గాలింపు చర్యలు



**నాగర్‌కర్నూల్, మార్చి29:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషిచేస్తున్నా యి. ప్రమాదం జరిగి 36 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ ఇద్దరు ఇంజనీర్ల మృతదేహాలు మాత్రమే లభించాయి. మిగిలిన ఆరుగురి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజు మాదిరి గానే శనివారం ఉదయం సైతం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్ క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు సహాయ చర్యలు చేపట్టేందుకు సొరంగంలోకి వెళ్లాయి. ఇంత శ్రమిస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్న ఆవేదనతో అధికారులు, రెస్క్యూ బృందాలు, కార్మికులు ఉన్నారు. సొరంగంలోకి ఉబికి వస్తున్న నీటి ఊటను నిలువరిస్తే తప్ప సహాయక చర్యలు ముందుకు సాగవనేది రెస్క్యూ బృందాలు చర్చించుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక అధికారి శివశంకర్ ఎప్పటి కప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ సల హాలు సూచనలు చేస్తూ అత్యాధునిక పరిక రాలతో సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తేలేకపోతున్నారు.

కొడంగల్ ప్రజల సమస్యలు తీర్చేందుకు

## ఎప్పుడూ సిద్ధమే

ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం రేవంత్



**కొడంగల్,మార్చి29:** తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో... ఏం చేయనో... మీకంటే ఎక్కు వగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని... మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు.

ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

## ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



**న్యూఢిల్లీ,మార్చి29:** ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండ మాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అను మతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు– లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందున్నారు.

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**సూర్యాపేట,మార్చి29 :** సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ. 2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు.




## ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ

పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి

**అమరావతి,మార్చి 29:** ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు

విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




**విజయవాడ,మార్చి29:** ఫ్రీ పథకాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెలంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు.

## నర్సింగాపూర్ పాఠశాల లో ఉగాది ఉత్సవాలు





**ములుగు ప్రతినిధి మార్చి 29 (పీపుల్స్ న్యూస్):**ఉగాది నూతన విశ్వావాసు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపాధ్యాయులు,విద్యార్థులు.ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పండుగా గురించి విశ్లేషించడం జరిగింది. తెలుగు మొత్తం 60 సంవత్సరాలులను విద్యార్థులు కంఠస్థలం చేసి అందరికీ వినిపించారు.విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, మాదాసు సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్యాల కెటిఆర్ సేన మండల అధ్యక్షులుగా మురహరి తిరపతి




**చిట్యాల మార్చి 29 (పీపుల్స్ న్యూస్):**కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ అదేశాలమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేటీఆర్ సేన మండల అధ్యక్షులు గా మురహరి తిరుపతి (ట్రిమ్స్) ను నియమించినట్టు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు ప్రకటించారు వారికి నియమకపత్రాన్ని చిట్యాల బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ తో కలిసి చిట్యాల మండల కేంద్రంలో అందించారు..ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మాజీ జడ్పీటిసి గొర్రె సాగర్, పి ఎ సి ఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏరుకొండ రాజేందర్, పెరుమాండ్ల రవీందర్, దూదిపాల తిరుపతి రెడ్డి, ఆరె పల్లి సమ్మయ్య, యూత్ నాయకులు గుండు నగేష్ తదితరులు. పాల్గొన్నారు

## మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్.**




The Hon'ble Chief Minister desires that the treatment of KONDAGARLLA CHANTI, W/O RAJESH, 2-40,ROHEER,ETURNAGARAM,MULUG, MULUG to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo Acute CKD advised for Dialysis and Immunosuppression.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SMT DANASARI ANASUYA SEETHAKKA,
Hon'ble MINISTER FOR PR&RD, RWS, WOMEN & CHILD WELFARE

Copy to:
KONDAGARLLA CHANTI,
W/O RAJESH,
2-40,ROHEER,ETURNAGARAM,MULUG, MULUG

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

**ఏటూర్ నాగారం, మార్చి 29 (పీపుల్స్ న్యూస్):** నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు దానసరి అనసూయ (సీతక్క) కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యానికి గురై నిమ్స్ హైదరాబాద్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన ఏటూరు నాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన తమ సమతా ఫౌండేషన్ సభ్యుడు కొండగొర్ల రాజేష్ భార్య కొండగట్ల చంటి కి రెండున్నర లక్షలు ఎల్ ఓ సి ఇప్పించి ఆపదలో ఆదుకున్నారని తెలిపారు. కొండగొర్ల చంటి కి శస్త్ర చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఖర్చు అవుతాయని నిమ్స్ వైద్యులు వెల్లడించగా వెంటనే ఆ నిరుపేద కుటుంబానికి సహాయం చేయవలసిందిగా మంత్రి సీతక్కకు విన్నవించానని ఆయన తెలిపారు. వెంటనే మంత్రి సీతక్క స్పందించి రెండున్నర లక్షల ఎల్ ఓ సి ఇప్పించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్నారని అన్నారు,.. ఆపదలో స్పందించిన మంత్రి సీతక్కకు, మంత్రి పిఏ సతీష్ కు, సమతా ఫౌండేషన్ తరపున దుర్గం నగేష్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కొండగుర్ల రాజేష్ మాట్లాడుతూ మంత్రి సీతక్క చేసిన సహాయానికి కృతజ్ఞుడనై ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. తమ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడంలో సీతక్కకు ఎవరు సాటి లేరని దుర్గం నగేష్ పేర్కొన్నారు.

## మనుమలకు లడ్డూలు మనము రాళ్లకు గాజులు





**ములుగు ప్రతినిధి మార్చి 29 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా వ్యాప్తంగా కొంత కాలంగా ఓ ఆచారం కొనసా గుతుంది ఉగాది పండుగకు ముందు అమ్మమ్మలు తమ మనుమరాళ్ల కు గాజులు మనమలకు లడ్డులు బహుమానంగా ఇవ్వాలని వదిన మరదళ్లకు పదునాలుగు గాజులు వేయాలని ఆచారం జిల్లా వ్యాప్తంగా చెక్కెర్లు కొడుతుంది దీంతో అమ్మమ్మలు మనుమలు మనవరాళ్లకు లడ్డూలు గాజులు అందిస్తున్నారు దీంతో స్వీటు షాపులు కంగనాల షాపులు గిరాకీ పెరిగింది

# చారిత్రాత్మక దేవాలయం రామప్పని సందర్శించిన బాలాజీ విద్యార్థులు







**ములుగు ప్రతినిధి మార్చి 29 (పీపుల్స్ న్యూస్):** బాలాజీ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు ముందస్తు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందస్తు ఉగాది సంబరాల్లో భాగంగా బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ములుగు ప్రధానోపాధ్యాయులు శ్రీ కొలగాని రజనీకాంత్ మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం, ఆరు రుచుల కలయికతో ఏర్పడే ఉగాది పచ్చడి యొక్క విశిష్టతను వివరించారు.రాబోయే తెలుగు విశ్వావసు సంవత్సరంలో మన పాఠశాల చక్కని విద్యా ప్రణాళికలతో ముందుకు సాగుతుందని వివరించారు. ఆ తదనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలోని యునెస్కో గుర్తింపు పొందిన ప్రాచీన కట్టడం రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని విద్యార్థులతో సహా సందర్శించారు. బాలాజీ విద్యార్థులకు గైడ్ వెంకటేశు కాకతీయులు నిర్మించిన శిల్ప సౌందర్యం రామప్ప దేవాలయం ఆవశ్యకతను వివరించారు. గణపతి దేవుని సేనాలోని రేచర్ల రుద్రుడు ఈ ఆలయాన్ని కట్టాడని, ఈ ఆలయంలోని శిల్పాలకు ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, పూర్ణేందర్, జగదీష్, రాకేష్ శర్మ, రంజిత్ రెడ్డి, రాజేష్,అనూష, సునీత, రమ్య, సింధుజ, వైష్ణవి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింల రక్షణ, అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నాం



**మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యతనిస్తుంది.**


**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి మార్చి 29( పీపుల్స్ న్యూస్):**ముస్లింల రక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వం అన్ని మతాలకి సమాన ప్రాధాన్యత నిస్తూ అన్ని మతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ మాసం ప్రార్థన లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అల్లా దీవెనలతో మీ జీవితాలు ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటున్నాని తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మిత్రులతో కలిసి మసీదులో ప్రార్థనలు చేయటం చాలా ఆనందంగా ఉందని, ఎన్నో ఏళ్లుగా నా గెలుపు లో కుటుంబ సభ్యులుగా వెన్ను వెంటున్న ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని అన్నారు.జిల్లాలో ఉపవాసం ఉంటున్న ముస్లిం మిత్రులందరికీ ముందుగా పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు అన్నదమ్ముళ్ల కలిసి ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రోజూ మొలకలను తింటే ఎన్ని అద్భుతాలు జరుగుతాయో తెలుసా..? షాకవ్వాల్సిందే..!

ప్రస్తుతం మన జీవన విధానం పూర్తిగా యాంత్రికం అయిపోయింది. దీని వల్ల చాలా మంది అధిక బరువు బారిన పడుతున్నారు. దీన్ని తగ్గించుకునేందుకు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చాలా మందికి అందం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. ఆరోగ్య సూత్రాలను పాటిస్తున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే వ్యాయామం చేయడం, ఇతర సూచనలు పాటించడం చేస్తుంటారు. కానీ పోషకాల విషయంలోనే సరైన ఆహారాన్ని తీసుకోరు. ఆరోగ్యం కోసం పోషకాలు కలిగి ఉండే ఆహారాలను తీసుకోవడం తప్పనిసరి. పోషకాల విషయానికి వస్తే మొలకల్లో ఉన్నన్ని పోషకాలు ఇతర ఏ ఆహారాల్లోనూ ఉండవనే చెప్పాలి. మొలకలను తినాలని చాలా మంది సూచిస్తుంటారు కూడా. పోషకాహార నిపుణులు కూడా ఇదే విషయం చెబుతుంటారు.ఇలా తయారు చేయాలి పల్లీలు, మెంతులు, అవిసె గింజలు, బార్లీ గింజలు, పెసలు వంటి అనేక దినుసులు, గింజలు, విత్తనాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పెసలను చాలా సులభంగా మొలకెత్తించి తినవచ్చు. ఒక రాత్రంతా పెసనలను నానబెట్టాలి. సుమారుగా 12 గంటల పాటు పెసలు నానిన తరువాత వాటిని తీసి ఒక శుభ్రమైన వస్త్రంలో వేసి మూటకట్టాలి. దీన్ని చీకటిగా ఉన్న ప్రదేశంలో పెట్టాలి. పొడి వాతావరణం ఉండాలి. ఇలా చేస్తే 1 నుంచి 2 రోజుల్లో మొలకలు వస్తాయి. ఇలా అన్ని రకాల గింజలను మొలకెత్తించి తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. మొలకలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది.నేరుగా తినకూడదు..మొలకల్లో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు కూడా సహాయ పడుతుంది. మొలకలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మొలకలతో వంటలు, సలాడ్స్ వంటివి చేసుకుని కూడా తినవచ్చు. మొలకలు తయారయ్యాక నేరుగా అలాగే తినకూడదు. ముందుగా వాటిని కాస్త కడగాలి. లేదంటే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది నేరుగా మన శరీరంలోకి చేరుతుంది. ఆరోగ్య సమస్యలను కలగజేస్తుంది. మొలకలు తయారు అయ్యాక వాటిని కడిగి నీళ్లు లేకుండా చేసి పెనంపై కాస్త వేయించి తినాలి. లేదా అందులోనే కాస్త కారం,ఉప్పు చల్లి తినవచ్చు. మొలకల్లో విటమిన్లు ఎ, బి1, సి, బి6, కె ఉంటాయి. వీటితోపాటు క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మెగ్నిషియం, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.అనేక పోషకాలు ..మొలకల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఫోలేట్ కూడా అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీర నిర్మాణానికి దోహదం చేస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి,



ఏకాగ్రత పెరుగుతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మొలకలను తింటే విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును పెంచడంతోపాటు కంటి సమస్యలను తగ్గిస్తుంది. మొలకల్లో అనేక ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తి అందేలా చూస్తాయి. దీని వల్ల ఉదయం మొలకలను తింటే రోజంతా చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎప్పుడూ నీరసం, అలసట అనేవి రావు. మొలకల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. నాన్ వెజ్ తినలేని వారికి మొలకలు ఒక వరం అనే చెప్పవచ్చు ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. ఇలా మొలకలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ ఆహారాలను తింటే మీకు గుండె పోటు అసలు రాదు.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది..

ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్ బారిన పడి ప్రాణాలు విడుస్తున్న విషయం తెలిసిందే.కోవిడ్ మహమ్మారి వచ్చి వెళ్లిన తరువాత చాలా మంది హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతుండడం అందరినీ కలవర పెడుతోంది. అప్పటి వరకు యాక్టివ్‌గా, చురుగ్గా, ఆరోగ్యంగా ఉన్నవారు కూడా సడెన్‌గా గుండె పోటుతో ప్రాణాలు విడుస్తున్నారు. అయితే ఇలా సడెన్ హార్ట్ ఎటాక్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.కానీ కొన్ని రకాల ఆహారాలను తింటుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుందని,గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో టమాటాలు ఎంతో అద్భుతంగా పనిచేస్తాయి. టమాటాల్లో అనేక పోషకాలు ఉంటాయి. టమాటా ల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ అధికంగా ఉంటుంది. ఇది గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. టమాటాలను ఏ రకంగా తరచూ తీసుకున్నా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. టమాటాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. వీటిల్లో ఉండే విటమిన్ సి, ఇ,ఫ్లేవనాయిడ్స్, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారిస్తాయి. మీకు బ్రొకలీ తెలిసే ఉంటుంది. ఇది చూసేందుకు కాలిఫ్లవర్ మాదిరిగా ఉంటుంది. కానీ ఆకుపచ్చని గుత్తుల పువ్వులు ఉంటాయి. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని గ్రీన్ కాలిఫ్లవర్ అని కూడా పిలుస్తారు. ఇందులో కెరోటినాయిడ్స్, ఇండోల్స్ తదితర సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలు ఉత్పత్తి కాకుండా చూస్తాయి.దానిమ్మ పండ్లు..బ్రొకలీలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, క్యాల్షియం, విటమిన్ బి2, ఐరన్ గుండెను సంరక్షిస్తాయి. రక్తసరఫరా మెరుగు పడేలా చూస్తాయి. బ్రొకలిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి.ఇక గుండె ఆరోగ్యానికి దానిమ్మ పండ్లు కూడా ఎంతో మేలు చేస్తాయి.ఈ పండ్లను తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. వీటిల్లో ఉండే విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. తరచూ దానిమ్మ పండ్లను తింటున్నా, దాని జ్యూస్‌ను సేవిస్తున్నా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.బీపీ తగ్గుతుంది .గుమ్మడి కాయ లుగుమ్మడికాయల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. అనేక ప్రయోజ నాలను అందిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడం తోపాటు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండెపోటు, క్యాన్సర్ వంటి ప్రా ణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే చేపలను తింటున్నా కూడా గుండె ఆరోగ్యంగా ఉంటుంది వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాల్లో ఏర్పడే అడ్డంకులను తొలగిస్తాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అదేవిధంగా బెర్రీలను కూడా తినాలి చెర్రీలు, రాస్ప బెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీ వంటి బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి.అంజీర్ పండ్లను ఆహారం లో భాగం చేసుకున్నా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే పోషకాలు గుండె పోటు రాకుండా అడ్డుకుంటా యి.ఇలా పలురకాల ఆహారాలను తరచూతింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

# అనుమతి G+2 నిర్మాణం G+5

## - అదనపు అంతస్తులపై చర్యలు ఉండవా..?
## - అధికారులు పనితీరు ఇదేనా..?
## - అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.?

**కుత్బుల్లాపూర్ : మార్చి 29 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్– గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు ఏదవచ్చుగా కొనసాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రోజురోజుకు అనుమతులు కంటే అంతస్తులను పెంచి నిర్మాణాలు జరుగుతున్నాయి. బోరంపేట విలేజ్ ప్లాట్ నెంబర్ 58 లో ఓ యజమాని ఇంటి నిర్మాణం కోసం మున్సిపాలిటీ నుండి G+2 అనుమతి తీసుకొని ఆపై G+5 నిర్మాణాన్ని యదేచ్చగా కొనసాగిస్తున్నాడు. దీనివలన ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండిపడుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలన అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**అక్రమ బిల్డింగును సీజ్ చేయాలని డిమాండ్.**
బౌరంపేట విలేజ్ లో ఫ్లాట్ నెంబర్ 58 లో అనుమతులకు మించి అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. కాగా ఈ నిర్మాణంపై అనేక ఫిర్యాదులు మున్సిపాలిటీ అధికారులకు అందినప్పటికీ కూడా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి సహకరించాలని ప్రజల కోరుతున్నారు. మరోవైపు అక్రమ నిర్మాణాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.







TS-bPASS

OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT

TS-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To
Sri. BAPU RADHANDI
S/o SRI. MADHUNAIAH RADHANDI
R/O.Flat No : 302, Sai Meadows Srinivasa Nagar colony, Jai bhart nagar, KPHB Hyderabad - 500072.

| | |
|---|---|
| Application No / Permit No | 279246/DUND/0245/2023 |
| DATE | 03-04-2023 |

Sir/Madam,
Sub: Dundigal Municipality, Medchal - Malkajgiri District - Permission for construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor situated at Plot No: PLOT.NO.58/PART (NORTH SIDE PORTION), Street/Road: BOWRAMPET, Locality: BOWRAMPET, Survey No: 448 AND 461, Bowrampet(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist) in an extent of 125.4 Sq.Mtrs (149.98 Sq.Yds). Building Permit Order- Issued - Reg

Ref: 1. Your Application 279246/DUND/0245/2023, dated: 03-04-2023
2. G.O.Ms.No.168, MA & UD, dt.07-04-2012.
3. G.O.Ms.No.7, MA & UD, dt.05-01-2016.
4. G.O.Ms.No. 62 MA & UD, dt. 21.03.2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri. BAPU RADHANDI |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | PLOT.NO.58/PART (NORTH SIDE PORTION) |
| 2 | Survey No | 448 AND 461 |
| 3 | Unapproved Layout | N/A |
| 4 | Street/Road | BOWRAMPET |
| 5 | Village Name | Bowrampet |
| 6 | Town / City | Dundigal |
| 7 | Mandal | Dundigal-Gandimaisamma |
| 8 | District | Medchal - Malkajgiri |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | |
| 1 | Extent of Plot | 125.4 Sq.Mtrs (149.98 Sq.Yds) |
| 2 | Road affected area | 0 Sq. Meters |
| 3 | Net Plot Area | 125.4 Sq. Meters |
| 4 | Height (Mts) | 6 |
| 5 | Setbacks | |
| | a. Front setback (Mts) | 1.5 |

**5 అంతస్తులు నిర్మాణం జరుగుతుంటే అధికారులు చూడలేదా..**

దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ అధికారులు సదరు నిర్మాణదారుడు కి కేవలం %+%ం2 కు మాత్రమే అనుమతులు ఇచ్చారు. కానీ సదరు నిర్మాణదారులు మాత్రం అంతటితో ఆపకుండా అదనంగా మరో మూడు అంతస్తులు నిర్మించాడు. అసలు రెండు అంతస్తులు పూర్తయిన వెంటనే గుర్తించాల్సిన అధికారులు ఐదు అంతస్తులు పూర్తయినప్పటికీ ఇంతవరకు ఆ అక్రమ నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రజలు మండిపడుతున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా వ్యవహరించాల్సిన తీరు ఇది కాదని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా వారి విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల ప్రభుత్వ అధికారులపై ప్రజల అభిప్రాయం మారే అవకాశం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నాడు.

## వైష్ణవి టెక్నో స్కూల్ లో ఘనంగా ఉగాది , రంజాన్ పర్వదిన వేడుకలు




**కుత్బుల్లాపూర్, మార్చి 29, (పీపుల్స్ న్యూస్ ) :** గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్పురి కాలనీలో వైష్ణవి టెక్నో స్కూల్ లో ఉగాది , రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా మతస్థుల సాంప్రదాయ దుస్తులు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. అనంతరం వైష్ణవి విద్యా




సంస్థల చైర్మన్ చెప్యాల నర్సింహులు గౌడ్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలన్నారు. ముస్లీం సోదరుల పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. పండుగల యొక్క విశిష్టతలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. అంతకు ముందు విద్యార్థులు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లీంలకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**కుత్బుల్లాపూర్, మార్చి 29, (పీపుల్స్ న్యూస్ ) :** గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ కు చెందిన జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నూతన అధ్యక్షులు ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ కుమారి పండిటి, జాయింట్ సెక్రటరీ రాములు, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు అశోక్ ఎర్రోళ్ల తదితరులు పాల్గొన్నారు.

## సంఘం అభ్యున్నతికి ఎల్లప్పుడు తన వంతు సహాయ సహకారాలుంటాయి

### బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 29, (పీపుల్స్ న్యూస్ ) :** సంఘం అభ్యున్నతికి ఎల్లప్పుడు తన వంతు సహాయ సహకారాలుంటాయని బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో "దళిత సంఘాల ఐక్యవేదిక –307" నూతన కార్యవర్గం సభ్యులు ముఖ్య సలహాదారులు కిషన్ రావు, గట్టు అశోక్, మజ్జల సత్యనారాయణ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దళిత సంఘాల ఐక్యవేదిక నూతన కార్యవర్గం సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. నా గెలుపులో కీలక పాత్ర పోషించి హ్యాట్రిక్ విజయాన్ని అందించిన దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులందరికీ నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు మంగ రాంచందర్, ప్రధాన కార్యదర్శి మేకల ఎల్లయ్య, కోశాధికారి జి.జే.రత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఎం.సాయిబాబా, గౌరవాధ్యక్షులు సిహెచ్.బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి పాటుపడాలి


### బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 29, (పీపుల్స్ న్యూస్ ) :** సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి పాటుపడాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ "హెచ్ఏఎల్ వెస్ట్ కాలనీ" వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్నీ డివిజన్లలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామన్నారు. రానున్న రోజుల్లో కూడా అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరిచామన్నారు. సంక్షేమ సంఘం సభ్యులంతా ఒక తాటిపై ఉన్నప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ కమలాకర్, సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు టివి.ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. శ్యాం కుమార్, సంయుక్త కార్యదర్శి హెచ్. మల్లికార్జున్, కోశాధికారి ఏ. అప్పలరాజు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి అప్పన్న హస్తంలా ఆదుకుంటుంది

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు




**కుత్బుల్లాపూర్, మార్చి 29, (పీపుల్స్ న్యూస్ ) :** ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహయ నిధి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 47 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్బుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, విజయ్ హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ ర్యాగింగ్ కలకలం

**నాగర్‌కర్నూల్, మార్చి29(:** ర్యాగింగ్‌పై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొన్నిచోట్ల ర్యాగింగ్‌లకు పాల్పడుతూనే ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే ఈ నెల 25న రాజస్థాన్‌కు చెందిన మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. అతని సెల్‌ఫోన్ తీసుకుని వీడియోలు సెండ్ చేసుకున్నారని అనంతరం తనపై దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో బాధిత విద్యార్థి ఫిర్యాదు చేశారు. ఈ ర్యాగింగ్ ఘటనపై కాలేజీ వైస్ ప్రిన్స్‌పాల్ సుగుణ స్పందించారు. ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు. వచ్చేనెల 2న వారితో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించామని, మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రిన్స్‌పాల్ సుగుణ తెలిపారు. తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో ఫస్టియర్ ఇయర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. అతనిపై వికృత చేష్టలకు పాల్పడ్డారు. దీనిపై బాధిత విద్యార్థి కాలేజీ ప్రిన్స్‌పాల్, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మెడికల్ కాలేజీల్లో చాలా వరకు జరుగుతున్నాయి. అయితే బయటకు రావడంలేదు. ఈ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థి ధైర్యం చేసి ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన గోప్యంగా ఉంచేందుకు యత్నించినప్పటికీ.. వెలుగులోకి వచ్చింది. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తనకు మెడికల్ కాలేజీ హాస్టల్‌కు తీసుకెళ్లి ర్యాగింగ్ చేశారని.. గోడ కుర్చీ వేయిం చడంతోపాటు.. లేని గ్యాస్ సిలిండర్‌ను ఉన్నట్లు ఫీలవుతూ మోయాలని అవహేళన చేసినట్లు తెలిపాడు. అయితే.. సీనియర్ల టాస్క్‌ను మధ్యలో ఆపేసినందుకు లెదర్ బెల్ట్‌తో దాడి చేశారని వెల్లడించాడు. ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో నోటి నుంచి రక్తం బయటకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాదు.. మొబైల్ ఫోన్ లాక్కొని పర్సనల్ ఫోటోలు, వీడియోలు షేర్ చేసుకొని తనను బ్లాక్ మెయిల్ చేశారని విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం సంచలనం సృష్టించింది.


# వైఎస్ వివేకా హత్యకేసు నిందితుడి సంచలన ఆరోపణలు..



**కడప :** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ తాజాగా సంచలన ఆరోపణలు చేశారు. వైకాపా నేతల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు తనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.రాచమల్లు తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారని, తాను కోట్ల రూపాయలు సంపాదించానని దుష్ప్రచారం చేస్తున్నారని సునీల్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వద్ద కోట్లాది రూపాయలు ఎక్కడున్నాయో రాచమల్లు నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సునీల్ యాదవ్ మాట్లాడుతూ, ప్రొద్దుటూరులో ఒక బీసీ నేతను ఎవరు చంపించారో అందరికీ తెలుసని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాచమల్లు ఎవరి కాళ్లు పట్టుకున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాచమల్లు యొక్క ప్రస్తుత రాజకీయ స్థితిపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల విడుదలైన ఒక సినిమా గురించి కూడా సునీల్ యాదవ్ స్పందించారు. వైఎస్ వివేకా హత్య కేసు నేపథ్యంలో తెరకెక్కినట్లుగా ఉన్న ఆ సినిమాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎందుకు అంత ఉలికిపాటు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఆ సినిమాలో అవినాష్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఉదయ్ పాత్రలను ఎందుకు చూపలేదని ఆయన నిలదీశారు. వైసీపీ నాయకులే ఈ సినిమాను తీశారని తాను అనుమానిస్తున్నట్లు సునీల్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. చివరగా సునీల్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా నేతల నుంచి తనకు ప్రాణహాని ఉందని స్పష్టం చేశారు. తన ఆరోపణలపై ప్రభుత్వం, పోలీసులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైఎస్ వివేకా హత్య కేసు దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో నిందితుడు ఈ విధమైన ఆరోపణలు చేయడం రాజకీయంగా , న్యాయపరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ వ్యాఖ్యలు రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో వేచి చూడాలి.

# స్విమ్మింగ్ ఫూల్ లో ప్రేమజంట రోమాన్స్.. సడెన్ గా భూకంపం.. ఏం జరిగిందంటే


**బ్యాంకాక్ :** శుక్రవారం బ్యాంకాక్ , మయన్మార్ ప్రాంతాల్లో సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రకృతి విలయంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా, వందల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి వంతెనలు కూలిపోయాయి, రోడ్లు ధ్వంసమయ్యాయి. పురాతన కట్టడాలు నేలమట్టమయ్యాయి. మయన్మార్‌తో పాటు థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో కూడా భూకంపం తీవ్ర ప్రభావం చూపింది. భూకంప కేంద్రం మయన్మార్‌లోని సగాయింగ్ ఫాల్ట్‌కు సమీపంలో ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. భూమి యొక్క అంతర్భాగంలోని టెక్టోనిక్ ప్లేట్లు కదలడం వల్ల ఈ భూకంపం సంభవించిందని వారు తెలిపారు. ఈ ప్లేట్లు 11 నుండి 18 మిల్లీమీటర్ల వేగంతో కదలడం వల్ల వాటి అంచులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి భూకంపాలు వస్తున్నాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.



పర్యాటక కేంద్రమైన బ్యాంకాక్‌లో భూకంపం కారణంగా అనేక భవనాలు కుప్పకూలాయి. ఆకాశాన్ని తాకే భవనాలు సైతం భూకంపం ధాటికి ఊగిపోయాయి. ఈ భయానక దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా, థాయ్‌లాండ్‌లోని ఓ స్కైస్క్రాపర్ యొక్క చివరి అంతస్తులో ఉన్న స్విమ్మింగ్ ఫూల్‌లో ఓ ప్రేమ జంట ఏకాంతంగా గడుపుతుండగా భూకంపం సంభవించింది. ఒక్కసారిగా భవనం ఊగిపోవడంతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీటిపై తేలుతూ ప్రేమలో మునిగిపోయిన ఆ జంట, భవనం ఊగడంతో ఏం జరుగుతుందో అర్థం కాలేదు. స్విమ్మింగ్ ఫూల్‌లోని నీరు ఒక్కసారిగా పైకి ఎగిసిపడింది, చుట్టూ ఉన్న వస్తువులు కింద పడిపోయాయి. భయంతో వణికిపోయిన ఆ ప్రేమ జంట వెంటనే స్విమ్మింగ్ ఫూల్ నుండి బయటికి పరుగులు తీశారు. ఈత దుస్తుల్లోనే తమ గదిలోకి వెళ్లిన అనంతరం లిఫ్ట్ ద్వారా కిందికి చేరుకున్నారు. “బతుకు జీవుడా” అంటూ వారు బయటపడ్డారని బ్యాంకాక్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. స్విమ్మింగ్ ఫూల్ నుండి ఆ ప్రేమ జంట భయంతో బయటికి వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

మయన్మార్ , బ్యాంకాక్‌లో సంభవించిన ఈ భూకంపం తీవ్ర నష్టాన్ని కలిగించింది. ప్రాణనష్టం ఆస్తి నష్టం భారీగా ఉండటంతో ఆ ప్రాంతాలు విషాదంలో మునిగిపోయాయి.

# అన్నీ మంచి రోజులే.. ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకు గాడ్ గిఫ్ట్



**అమరావతి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ సీనియర్ మహిళా నాయకురాలు కావలి ప్రతిభాభారతి కుటుంబంలో అంతా మంచే జరుగుతోంది. సుదీర్ఘకాలం పాటు రాష్ట్ర రాజకీయాలతోపాటు శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పిన ప్రతిభాభారతి కుమార్తె గీష్మ ప్రసాద్ ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఐదు ఎమ్మెల్సీ ఖాళీల్లో ఒకటి అనూహ్యంగా దక్కించుకున్న గీష్మ అంతకుముందు ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గానూ పదవి దక్కించుకున్నారు. పది నెలల కాలంలో రెండు పదవులు దక్కించుకున్న గీష్మ తాజా మరో అద్భుతమైన బహుమతిని అందుకున్నారు. 2018లో గీష్మ కుటుంబంలో విషాదం తర్వాత ఎట్టకేలకు ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చారు. 2018లో గీష్మ పెద్దకుమారుడు అనారోగ్యంతో మరణించారు. దాంతో ఆ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. మళ్లీ ఏడేళ్ల తర్వాత గీష్మ మరో బిడ్డకు జన్మనివ్వడంతో ఆ ఇంట ఆనందం వ్యక్తమవుతోంది. శుక్రవారం ప్రసవించిన గీష్మ, బిడ్డతో సహా ఆరోగ్యంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో బియ్యం గింజ మింగడంతో ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో గీష్మ పెద్దకుమారుడు దూరమయ్యాడు. అప్పటి నుంచి పిల్లల కోసం వేచిచూసిన గీష్మ మళ్లీ మగబిడ్డకు జన్మనిచ్చారు. తొలి నుంచి టీడీపీలో కొనసాగుతున్న గీష్మ కుటుంబానికి ప్రస్తుతం అంతా మంచే జరుగుతోందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నాయకురాలికి అనూహ్యంగా ఎమ్మెల్సీగా ఎంపిక చేసి పార్టీ తగిన గుర్తింపునిచ్చిందని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఇలాంటి సమయంలోనే గీష్మ తల్లి అయ్యారనే వార్త వారిని మరింత ఆనందానికి గురిచేసింది.

# జలియన్ వాలాబాగ్ పై బ్రిటన్ మొసలి కన్నీరు కారుస్తుందా

**బ్రిటన్ :** ఆనాటి మారణ హోమాన్ని వర్ణించేందుకు మాటలు చాలవు.. చెప్పేందుకు నోరు రాదు.. అమాయకులు.. పసిపిల్లలతో వచ్చిన మహిళలు.. తలుపులు మూసేసి.. ఎవరూ పారిపోకుండా చేసి.. బ్రిటిష్ అధికారి జరిపిన మారణకాండ చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోయింది. ఇది జరిగి 105 ఏళ్లు.. వచ్చే ఏప్రిల్ కు 106 ఏళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో బ్రిటన్ ఎంపీ ఓ అనూహ్య ప్రతిపాదన చేశారు.

జలియన్ వాలాబాగ్.. 1919 ఏప్రిల్ 13.. ఎర్రటి ఎండ.. వేలమంది అక్కడ సమావేశం అయ్యారు. ఇదే సమయంలో బ్రిటిష్ పోలీసులు జనరల్ డయ్యర్ సారథ్యంలో మారణకాండకు దిగారు. దీంతో 1,500 మంది ప్రాణాలు కోల్పోయారు. 1,200 మంది గాయపడ్డారు. ఈ దారుణాన్ని బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ తాజాగా ఆ దేశ పార్లమెంటులో గుర్తు చేశారు. వేలాది అమాయకుల మరణం, గాయపడిన ఈ ఘటనకు గాను భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ పాలకులు తెచ్చిన రౌలత్ చట్టంపై అప్పట్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. దీనిని కఠినంగా అణచివేయాలని నిర్ణయించింది. 1919లో పంజాబ్‌లో ప్రసిద్ధ



నాయకులు డాక్టర్ సత్యపాల్, సైపుద్దీన్ కిచ్లూలను బంధించింది. దీంతో ప్రజలు వీధుల్లోకి వచ్చారు. అప్పటి ఉమ్మడి పంజాబ్ లోని అమృతసర్‌లో మార్షల్ లా విధించింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చే బాధ్యతను జనరల్ డయ్యర్‌కు అప్పటింగింది. ఆ ఏడాది ఏప్రిల్ 13న వైశాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని అమృతసర్ లోని వాలాబాగ్ మైదానంలో నిరసన సభ, వైశాఖీ వేడుకలకు వేలాదిమంది సమావేశమయ్యారు. దీనికి అనుమతి లేదంటూ నిషేధాజ్ఞలు జారీ చేసిన డయ్యర్.. సాయుధ దళంతో మైదానాన్ని చుట్టుముట్టాడు. హెచ్చరికలు కూడా లేకుండా జనంపై తూటాల వర్షం కురిపించాడు. దీంతో మైదానం శవాలతో నిండిపోయింది. కాగా, డయ్యర్ చర్యలను అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం సమర్థించలేదు. ఆయనను బ్రిటన్ పంపించేసింది. అయితే, 20 ఏళ్లు అతడిని వెంటాడిన సర్దార్ ఉద్ధమ్ సింగ్.. ఇంగ్లండ్ వెళ్లి మరీ చంపేశారు.

ఇక డయ్యర్ మారణ కాండకు వందేళ్లు పూర్తయిన సందర్భంగా 2019లో యూకే ప్రధానిగా ఉన్న, కన్జర్వేటివ్ పార్టీకి చెందిన థెరిసా మే ఈ ఘటనను ఓ మచ్చగా మాత్రమే అభివర్ణించారు కానీ క్షమాపణ చెప్పలేదు. ఇప్పుడు మళ్లీ ఏప్రిల్ 13 రాబోతున్న సందర్భంగా విపక్ష కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ బ్లాక్ మన్ మాత్రం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ, ఇక్కడ రాజకీయ కోణం కూడా ఆలోచించాలి. యూకేలో మొన్నటివరకు సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నది ఈయన పార్టీనే. అప్పుడు ఏమీ చెప్పకుండా ఇప్పుడున్న ప్రభుత్వాన్ని క్షమాపణ కోరాలనడం రాజకీయ మొసలి కన్నీరే అవుతుంది.

# చంద్రబాబు, నితీష్ లను ముస్లింలు క్షమించరు



**బీహార్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీష్ కుమార్‌లపై హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు తెలిపినందుకు ముస్లింలు వారిని ఎప్పటికీ క్షమించరని ఆయన అన్నారు. రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా ఫతే దర్వాజాలో ముస్లిం ప్రజలను ఉద్దేశించి ఒవైసీ ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా షరియత్‌పై దాడి చేయడానికి బీజేపీకి సహకరించినందుకు చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్, లోక్ జనశక్తి పార్టీ నాయకుడు చిరాగ్ పాస్వాన్, రాష్ట్రీయ లోక్‌దళ్ నాయకుడు జయంత్ చౌదరిలను ముస్లింలు ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. ఈ నలుగురు నేతలు వ్యతిరేకించి ఉంటే ఈ బిల్లు ఆగిపోయేదని, కానీ వారు బీజేపీతో కలిసి ముస్లింల మసీదులు, వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడానికి అనుమతిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ బిల్లు హిందూత్వ అజెండాలో భాగంగా ముస్లింల షరియత్‌ను కాలరాయడానికి, వారి వక్ఫ్ ఆస్తులను లాక్కోవడానికి ఉద్దేశించబడిందని ఒవైసీ దుయ్యబట్టారు.

వక్ఫ్ సవరణ బిల్లును “బ్లాక్ బిల్లు”గా అభివర్ణిస్తూ, ఇది వక్ఫ్ ఆస్తులను నాశనం చేస్తుందని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తులు ముస్లింల పూర్వీకుల ఆస్తులని, అవి ప్రభుత్వానికి చెందినవి కావని ఆయన నొక్కి చెప్పారు. హిందువులు మాత్రమే వారి దేవాలయాల నిర్వహణ కమిటీలలో ఉండగలరని, మరి ముస్లిమేతరులు వక్ఫ్ బోర్డులో ఎలా సభ్యులుగా ఉంటారని ఆయన ప్రశ్నించారు. ఒక దేవాలయం లేదా ఇతర మతపరమైన ఆస్తిని 12 సంవత్సరాలు ఆక్రమిస్తే ఆక్రమణదారుడు యజమాని కాదని, కానీ వక్ఫ్ ఆస్తిని ఆక్రమిస్తే మాత్రం ఆక్రమణదారుడే యజమాని అవుతాడని ప్రధాని మోదీ చెబుతున్నారని ఆయన విమర్శించారు. ఇది ముస్లింల పట్ల వివక్ష చూపడం కాదా అని ఆయన నిలదీశారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 26, 29లను ఉల్లంఘిస్తుందని ఒవైసీ ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ బిల్లు కలెక్టర్లకు వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారాన్ని ఇస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలను కూడా ఒవైసీ ఖండించారు. ఒక ప్రాంతంలో 100 మంది ముస్లింలు, 50 మంది హిందువులు ఉంటే హిందువులు సురక్షితంగా ఉండరని యోగి చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. భారతదేశంలో ముస్లింల నుంచి హిందువులకు, హిందువుల నుంచి ముస్లింలకు ఎలాంటి ముప్పు లేదని, నిజమైన ముప్పు ఆర్ఎస్ఎస్, దాని సిద్ధాంతం, మోదీ, యోగిల నుంచి ఉందని ఆయన ఆరోపించారు. కాగా, వక్ఫ్ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు రంజాన్ చివరి శుక్రవారం నాడు ముస్లింలు నల్ల బ్యాండ్లు ధరించారు. అసదుద్దీన్ ఒవైసీ కూడా తన చేతికి నల్ల బ్యాండ్ ధరించి నిరసన తెలిపారు.


# భారతీయుల ఇళ్లలో 10 దేశాల్ని మింగేసేంత బంగారం నిల్వలు



**చైనా :** భారతదేశంలో ప్రతి కుటుంబం బంగారం కొనుగోళ్లకు ఎంతో ప్రాధాన్యతనిస్తుంది. ఎవరి ఒంటిపై ఎంత బంగారం ఉంది? ఇంట్లో ఎంత పెద్దగా నిల్వలు ఉన్నాయి? అనేది హోదాను, పొదుపును, ముందస్తు జాగ్రత్తను సూచిస్తుంది. ఎన్‌ఫోర్స్ మెంట్ (ఈడీ) అధికారులు గోడలు బద్దలు కొట్టి, బాత్రూములు, బెడ్ రూమ్ లు వెతికినప్పుడు గుట్టలుగా నగలు, ఆభరణాలు బయటపడిన సందర్భాలు అనేకం. బంగారం అంటే భారతీయులకు అంత పిచ్చి. తాజాగా అందించిన సర్వే వివరాల ప్రకారం.. భారతదేశంలోని గృహ బంగారం నిల్వలు 25,000 టన్నులకు చేరుకున్నాయని, ఇది ప్రపంచంలోని టాప్ 10 కేంద్ర బ్యాంకుల మొత్తం నిల్వలను అధిగమించిందని అంచనా. సంపదలో భాగంగా బంగారంపై భారతీయుల జాగ్రత్త దీనికి కారణం. దేశంలో మునీశ్వరుల కాలం నుంచి, రాజులు చక్రవర్తుల కాలం నుంచి శతాబ్దాలకుగా పాతుకుపోయిన కల్చర్ ఇది. ఆర్థికంగాను బంగారంపై భారతీయులు ఎక్కువగా ఆధారపడతారు. బంగారం తక్షణ ధన అవసరాలు తీర్చే కామధేనువు. యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, చైనా, స్విట్జర్లాండ్, ఇండియా, జపాన్, టర్కీ (వీటి కేంద్ర బ్యాంకుల్లోని నిల్వలు) దేశాలన్నిటి బంగారం నిల్వల్ని కలిపి చూసినా.. భారతీయ గృహాల్లో ఈ నిల్వలు అధికమని హెచ్.ఎస్.బి.సి సర్వే నివేదించింది. ఈ దేశాల్లో భారతీయ గృహస్తుల బంగారం నిల్వల కంటే తక్కువ బంగారాన్ని కలిగి ఉన్నాయి. దీనిని బట్టి మన భారతీయులకు పొదుపు ఎంత గొప్పగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశంలోని పొదుపు, పెట్టుబడి వ్యూహాలలో బంగారం ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో దీనిని బట్టి అంచనా వేయొచ్చు. ఆర్థిక అనిశ్చితి, కరెన్సీ హెచ్చుతగ్గుల క్లిష్ట సమయాల్లోను బంగారం కుటుంబాన్ని ఆదుకుంటుందన్నది దేశంలోని ప్రజల నమ్మిక. భారతీయ కుటుంబాలకు బంగారం చారిత్రాత్మకంగా ప్రాధాన్యత కలిగిన ఆస్తి. వివాహాలు, పండుగలు, మతపరమైన వేడుకలు బంగారం కొనుగోళ్ల డిమాండ్‌ను పెంచుతాయి. గ్రామీణ కుటుంబాలు తరచుగా బ్యాంకింగ్ ఆస్తులకు ప్రత్యామ్నాయంగా బంగారాన్ని ఉపయోగిస్తాయి. బంగారం ధరలలో ప్రపంచ మార్కెట్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉంది. కుటుంబాలు, ప్రైవేట్ యాజమాన్యం భారతదేశంలో ముందంజలో ఉండగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు కూడా ఇటీవలి సంవత్సరాలలో బంగారం కొనుగోళ్లను పెంచాయి. ఆర్థిక అస్థిరత నుండి రక్షణగా కేంద్ర బ్యాంకులు బంగారాన్ని చూసే ప్రపంచ ధోరణికి అనుగుణంగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తన బంగారు నిల్వలను క్రమంగా పెంచుకుంది.

# విదేశీ విద్యార్థుల మీద భారీ బాంబ్ వేసిన ట్రంప్

**అమెరికా:** అగ్రరాజ్యం అమెరికాలో భావస్వేచ్ఛ ఎక్కువన్న మాట తరచూ వినిపిస్తుంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. ఆ వాదనల్లో ఎలాంటి నిజం లేదన్న విషయాన్ని తేల్చి చెప్పేలా నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన తీసుకున్న నిర్ణయం పెను సంచలనంగా మారింది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో పలువురికి ఈమెయిల్స్ వచ్చా యి. వీటి సారాంశం.. మీ వీసా రద్దైంది. మీ దేశానికి మీరు వెళ్లిపోండని.



దీనికి కారణం.. విదేశీ విద్యార్థులు ఆందోళనల్లోనూ.. నిరసనల్లో పాల్గొనటమే. ఇలా పాల్గొన్న విద్యార్థుల్ని దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లుగా పేర్కొంటూ రాత్రికి రాత్రి వీసా రద్దు చేసినట్లుగా పేర్కొంటూ ఈమెయిల్స్ పంపారు. ఈ తరహా ఈమెయిల్స్ ను అందుకున్న వారిలో భారత విద్యార్థులు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. వీసాలు రద్దైన విద్యార్థులు తక్షణమే దేశాన్ని వీడాలని.. లేదంటే బలవంతంగా వారి దేశాలకుతరలిస్తామన్న హెచ్చరికలు చేయటం గమనార్హం. విశ్వవిద్యాలయాల్లో జరిగిన వివిధ ఆందోనల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన విదేశీ విద్యార్థులతో పాటు.. ఆందోళనల్లో పాల్గొన్న వారికే కాకుండా ఆ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారికి కూడా ఇదే తరహాలో ఈమొయిల్స్ వెళ్లాయి. చివరకు ఈ పోస్టులకు లైకులు కొట్టిన వారికి వార్నింగ్ లు వెళ్లటం విశేషం. బ్యూరో ఆఫ్ కాన్సులర్ ఆఫైర్స్ వీసా నుంచి విదేశీ విద్యార్థులకు ఈమొయిల్స్ వెళుతున్నాయి. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్ నుంచి అందుతున్న ఈ మొయిల్స్ లో.. “అమెరికా జాతీయ చట్టంలోని సెక్షన్ 221(ఐ) ప్రకారం.. మీ వీసా రద్దు అయ్యింది. ఈ మేరకు స్టూడెంట్ ఎక్స్ఛెంజ్ విజిటర్ ప్రోగ్రామ్ కు బాధ్యత వహించే అధికారులకు సమాచారం వెళ్లింది. మీ వీసా రద్దు అంశం గురించి సంబంధిత కాలేజీ యాజమాన్యానికి తెలియజేయొచ్చు” అని పేర్కొంటున్నారు. వార్నింగ్ మెసేజ్ లు.. ఈ మొయిల్స్ వచ్చిన వారు తమ స్వదేశాలకు వెళ్లేందుకు సీబీపీ హోం యాప్ ను ఉపయోగించుకోవాలన్న సూచన చేసింది. ఆన్ లైన్ లో యాక్టివ్ గా ఉండటం వల్ల కలిగే పరిణామాలు.. భావ ప్రకటనా వ్యక్తమవుతోంది.

# ఎలన్ మస్క్ ది అంతా మోసం



**మస్క్ :**ప్రపంచంలోనే కుబేరుడిగా ఊరికే కాలేదు. ఆయన బిజినెస్ తెలివితేటలు అన్ని ఉన్నాయి కాబట్టే ఆ అగ్రస్థానంలో కూర్చున్నారు. ఇప్పటికీ కూడా అప్రతిహతంగా సాగుతున్నాడు. టెస్లా అధినేత ఎలన్ మస్క్ ట్రాక్ రికార్డ్ చూస్తే ఇది మనకు అర్థమవుతుంది. వ్యాపారం నుంచి రాజకీయం వరకూ ఆయన వాడని వ్యక్తులు లేరు.. ఉపయోగించుకోని మనిషి లేరంటాడు. సరైన విధంగా అడుగులు వేస్తూ అన్ని వ్యవస్థలు సరిగ్గా వాడుకుంటూ.. లూప్ హెూల్స్ ను ఆయుధంగా మారుస్తూ వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన ఎలన్ మస్క్ తెలివితేటలపై కథలు కథలుగా చెబుతారు.తాజాగా తను ఎంతో ముచ్చటపడి కొన్న ఎక్స్ సంస్థ ( ట్విట్టర్)ను అమ్మేశాడు. అదేంటి అన్ని బిలియన్లు పోసి కొని.. అందరూ పోస్టులను ఊడగొట్టించి.. భారీగా ఫీజులు పెట్టి మరీ ముక్కుపిండి వసూలు చేస్తున్న మస్క్ తన ఫేవరెట్ సోషల్ మీడియాను అమ్మడం ఏంటని అందరూ ముక్కున వేలేసుకున్నారు. మస్క్ ట్విట్టర్ ఎక్స్ ను అమ్మారని తెలియగానే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ మస్క్ మావ ఏకంగా టాక్సులు మాఫీ చేసుకోవడానికి పెద్ద స్కెచ్ వేశాడని తెలిసి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. టాక్స్ లు ఎగ్గొట్టడానికి అమ్మకం,.. కొనడం అనే ట్రిక్ చేసి మోసం చేశాడని ఇప్పుడు వ్యాపారవర్గాల్లో జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎలాగూ తను సపోర్టు చేసి గెలిపించిన డొనాల్డ్ ట్రంప్ ఉన్నాడు. అందుకే తెలివిగా ఈ వ్యాపార తెలివితేటలు వాడి టాక్సులు ఎగ్గొట్టే కొత్త ఎత్తుగడను మస్క్ మావ అమలు చేశారని కథలు కథలుగా చెప్పుకుంటున్నారు.తన చేతిలో ఉన్న అతిపెద్ద సోషల్ మీడియా ఎక్స్ ను తాజాగా అమ్మేసినట్లుగా ప్రకటించాడు. నిజమా? అన్న ఆశ్చర్యానికి గురై.. తేరుకునే లోపు అసలు ట్విస్టును రివీల్ చేసి.. అతగాడి తెలివికి ఫిదా అయ్యేలా చేశాడు. ఎందుకంటే.. ఎక్స్ ను అమ్మింది బయటవారికి కాదు. తనకు చెందిన ఒక స్టార్టప్ కంపెనీకి అమ్మేశాడు. ఈ మేరకు తాను తీసుకున్న నిర్ణయాన్ని ఎక్స్ లో వెల్లడించాడు. 33 బిలియన్ డాలర్లకు ఎక్స్ ను అమ్మివేసినట్లుగా ప్రకటించిన మస్క్.. దాన్ని కొనుగోలు చేసిన స్టార్టప్ సంస్థ విలువను తాజాగా రూ. 80 బిలియన్ డాలర్లుగా నిర్ధరించారు. ఎక్స్ ను తనకు చెందిన ఏఐ స్టార్టప్ సంస్థ 'ఎక్స్ ఏఐ' కు అమ్మినట్లుగా ప్రకటించారు. అధునాత ఏఐ సామర్థ్యాన్ని ఎక్స్ కు అనుసంధానం చేయటం ద్వారా ఉత్తమ ఫలితాల్ని రాబట్టవచ్చని తన తాజా పోస్టులో వెల్లడించారు.చాట్ జీపీటీకి పోటీగా గత ఏడాది ఎక్స్ ఏఐ సంస్థను మస్క్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఎక్స్ ఏఐ.. ఎక్స్ భవిష్యత్ లు ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నట్లుగా చెప్పిన మస్క్.. డేటా మోడల్స్ ను అనుసంధానం చేయటం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాల్ని రాబట్టేందుకు ముందడుగు వేస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ రెండు సంస్థలు ఒకటి కావటం ద్వారా కోట్లాది మంది ప్రజలకు అదిరే అనుభూతి అందుతుందని మస్క్ వెల్లడించారు.ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్.. టెస్లా.. స్పేస్ ఎక్స్ సీఈవోగా కీలక బాధ్యతలు చేపడుతున్న సంగతి తెలిసిందే. చివరగా.. 2022లో ఇప్పటి ఎక్స్ అప్పటి ట్విటర్ ను 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న మస్క్.. రెండేళ్లు తిరిగేసరికి దానిని 33 బిలియన్ డాలర్లకు అమ్మేయటం ఒక ఎత్తు అయితే.. సదరు సంస్థను తన స్టార్టప్ కు అమ్మేయటం ద్వారా దాని విలువను ఏకంగా 80 బిలియన డాలర్ల సంస్థగా మార్చటమే మస్క్ ముదురు తెలివికి నిదర్శనంగా చెప్పొచ్చుదీనివెనుక టాక్స్ లు ఎగ్గొట్టే అతిపెద్ద గేమ్ ను ఎలన్ మస్క్ ఆడాడని వ్యాపారవర్గాలు అంటున్నాయి.. ఒక కంపెనీ వాల్యూ పెరిగితే ప్రభుత్వానికి కట్టాల్సిన టాక్సులు పెరుగుతాయి. దాన్ని తక్కువకు అమ్మితే కట్టాల్సిన టాక్సులు తగ్గిపోతాయి. సరిగ్గా ఇదే ట్రిక్ ను ఫాలో అయిన ఎలన్ మస్క్ కొత్త స్టార్టప్ కంపెనీకి ఈ అతిపెద్ద ఎక్స్ ను అమ్మేసి టాక్సులు ఎగ్గొట్టాడని వ్యాపారవర్గాలు అంటున్నాయి. మస్క్ మావ తెలివికి అందరూ ఆశ్చర్యపోతున్న పరిస్థితి నెలకొంది. ఊరికే ప్రపంచంలోనే నంబర్ 1 కుబేరుడు కాలేదు మస్క్ అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు ట్రోల్ చేస్తున్న పరిస్థితి నెలకొంది.

# వైసీపీతో సంబంధాలు కొలికపూడి ఎపిసోడ్ లో తాజా అప్డేట్స్



**హైదరాబాద్ :**తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారాన్ని టీడీపీ అధిష్టానం సీరియస్ గా తీసుకుంది. పార్టీ నేత రమేశ్ రెడ్డిపై 48 గంటల్లోగా చర్యలు తీసుకోకపోతే రాజీనామా చేస్తానంటూ అల్టిమేటం జారీ చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేగా ఎన్నికైన నుంచి కొలికపూడి అనేక వివాదాలకు కేంద్రంగా మారుతున్నారు. దీంతో ఆయన ప్రవర్తన హైకమాండుకు తలనొప్పిగా మారింది. రాజకీయాలకు కొత్త కావడంతో కొన్నాళ్లు సమయం ఇవ్వాలని భావించిన అధిష్టానం ఇన్నాళ్లు వేచిచూసిందని చెబుతున్నారు. పది నెలలు కావస్తున్నా కొలికపూడి తీరు మారకపోవడంతో ఇక తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పార్టీకి ఆయన అల్టిమేటం జారీ చేయడం పరాకాష్టగా చూపుతూ ఎమ్మెల్యేపై వేటు వేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు.తిరువూరు నియోజకవర్గానికి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ రమేశ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే కొలికపూడి పార్టీకి డెడ్ లైన్ విధించడం రాజకీయంగా సంచలనం రేపుతోంది. పార్టీలో ఏదైన అంతర్గత సమస్య ఉంటే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి నాలుగు గోడల మధ్య సమస్యను పరిష్కరించుకోవాల్సివుంటుందని, కానీ కొలికపూడి మీడియా ముఖంగా పార్టీకే హెచ్చరికలు జారీ చేయడం తీవ్రంగా పరిగణించాలని పార్టీ నేతలు సూచిస్తున్నారు. మరోవైపు కొలికపూడి ప్రవర్తనపై పార్టీ అధిష్టానం ఆరా తీస్తోంది. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తిరువూరులోని వార్డు, గ్రామ స్థాయి నేతలకు ఫోన్లు చేసి సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. మెజార్టీ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఎమ్మెల్యే కొలికపూడి టీడీపీ నేతలు, కార్యకర్తలను దూరంపెడుతూ వైసీపీ నేతలతో సంబంధాలు ఏర్పరుచుకుంటున్నారని అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఇసుక రవాణాకు సంబంధించి తిరువూరుకు చెందిన వైసీపీ నేతలతో ఎమ్మెల్యే కొలికపూడి సంబంధాలు ఏర్పరుచుకున్నారని పార్టీ కార్యకర్తలు ఫిర్యాదు చేశారని చెబుతున్నారు. మరోవైపు పార్టీ అధిష్టానం ఆదేశాలతో జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం తిరువూరు టీడీపీ నేతలతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే కొలికపూడికి మాజీ ఏఎంసీ చైర్మన్ రమేశ్ రెడ్డి మధ్య వివాదంపై ఆరా తీశారు. రమేశ్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్న ఆడియో నిజమో? కాదా? అనేది కూడా వివరణ ఇవ్వాలని కోరినట్లు చెబుతున్నారు.ఏఎంసీ మాజీ చైర్మన్ తో వివాదం ఉంటే ఎమ్మెల్యే వ్యక్తిగత స్థాయిలో చూసుకోవాలని, కానీ పార్టీ క్రమశిక్షణను అతిక్రమిస్తూ అధిష్టానానికే అల్టిమేటం జారీ చేయడంపై పార్టీ నాయకత్వం అసంతృప్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. ఇలాంటి ప్రవర్తన కారణంగానే జరవరిలో ఆయనను క్రమశిక్షణ సంఘం పిలిపించి వివరణ తీసుకుందని గుర్తు చేస్తున్నారు. ఆయన వ్యవహారంతో నిత్యం ఏదో వివాదాలు చెలరేగడంతోపాటు కార్యకర్తలు, మహిళలు ఆత్మహత్యాయత్నాలకు ఒడిగట్టడం కూడా పార్టీ సీరియస్ గా పరిగణిస్తోందని అంటున్నారు. మరోవైపు దుందుడుకు ప్రవర్తనతో ప్రభుత్వానికి తలనొప్పులు తెస్తున్నారని అంటున్నారు. గతంలో బెల్టుషాపులు ఉన్నాయని ఆరోపిస్తూ ఎమ్మెల్యే బహిరంగంగా మద్యం ప్రదర్శించడం కూడా పార్టీ పెద్దలు మరోమారు హైకమాండ్ దృష్టికి తీసుకువెళ్లారంటున్నారు.మొత్తంగా కొలికపూడి వ్యవహారంపై పూర్తి నివేదిక తెప్పించుకుంటున్న టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యేతో తలనొప్పిని వదిలించుకునే దిశగా అడుగులు వేస్తోందని అంటున్నారు. పది నెలలుగా నిత్యం వివాదాలతో తిరువూరు టీడీపీ నేతలు మనస్శాంతి లేకుండా గడుపుతున్నారని, ఇకనైనా ఎమ్మెల్యేని కట్టడి చేయకపోతే నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి మరింత ఘోరంగా దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కొలికపూడిపై టీడీపీ హైకమాండ్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# మీ ఆప్యాయత సల్లగుండ.. ఇదీ తెలంగాణ అంటే



**హైదరాబాద్ :**తెలంగాణోళ్లకు అభిమానం ఎక్కువ అంటారు. ఇంటికొస్తే చాలా మర్యాదలు చేస్తారు. కులం, గోత్రాలు పెద్దగా చూడరు. పంతాలు పట్టింపులు పట్టించుకోరు. గ్రామాల్లో అయితే కులమతాలకు అతీతంగా వరుసలు పెట్టి పిలుచుకుంటారు. ఆ స్ఫూర్తి క్షేత్రస్థాయిలోనే కాదు.. అసెంబ్లీదాకా పాకింది. రాజకీయాల్లో కత్తులు దూసుకునే బీఆర్ఎస్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు.. అసెంబ్లీలో మాత్రం మనసారా కలిసిపోయి ఒకరితో ఒకరు ముచ్చట్లు పెట్టుకున్నారు. ఈ అరుదైన దృశ్యానికి తెలంగాణ అసెంబ్లీ సాక్షంగా నిలిచింది. నిలువెల్లా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటింది.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం ముగిశాయి. గతంలో ఎన్నడూ లేనంత వేడిగా జరిగిన ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలపై అర్థవంతమైన చర్చలు జరిగాయి. రాష్ట్రానికి సంబంధించిన అనేక ముఖ్యమైన విషయాలపై అసెంబ్లీలో సమగ్రంగా చర్చించి, వివిధ జాతీయ సమస్యలపై తీర్మానాలు కూడా ఆమోదించారు. అదే సమయంలో, అధికార కాంగ్రెస్ , ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ మధ్య మాటల యుద్ధాలు చెలరేగాయి. కాంగ్రెస్ , బిజెపి మధ్య, అలాగే బిజెపి , బిఆర్ఎస్ మధ్య కూడా తీవ్రమైన వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి.అన్ని చర్చలు.. ఘర్షణలు ఉన్నప్పటికీ, అన్ని పార్టీల సభ్యులు తమను ఎన్నుకున్న ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారు. పార్టీలకతీతంగా కాంగ్రెస్ కూడా ఈ ప్రయత్నాలను స్వాగతించింది. ఫలితంగా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రజాస్వామ్య పాలనకు అద్దం పట్టేలా జరిగాయని పలువురు కొనియాడుతున్నారు.జాతీయ రాజకీయాల్లో కమ్యూనిస్టులు.. బిజెపి మధ్య సాంప్రదాయకంగా ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, తెలంగాణ అసెంబ్లీలో సిపిఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు , బిజెపి సభ్యుడు అలెటి మహేశ్వర్ రెడ్డి తమ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి చర్చల్లో పాల్గొన్నారు. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది.ఇదిలా ఉండగా అసెంబ్లీ లోపల.. వెలుపల బిజెపి , కాంగ్రెస్ మధ్య నిరంతరం మాటల యుద్ధాలు జరుగుతున్నప్పటికీ బిజెపి సభ్యుడు పాయల్ శంకర్ పార్టీ రాజకీయాలను పక్కనపెట్టి తన నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి నేరుగా మంత్రి సీతక్కను కలిశారు. సీతక్క కూడా పార్టీ భేదాలను పట్టించుకోకుండా శంకర్ ఆందోళనలను విని నోట్ చేసుకున్నారు, ఇది సహకార విధానానికి నిదర్శనం.సమావేశాల్లో కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కెటిఆర్ మధ్య, రేవంత్ – హరీష్ రావు మధ్య, అలాగే కెటిఆర్ – వివిధ మంత్రుల మధ్య తీవ్రమైన వాగ్వాదాలు జరిగాయి. సమావేశాల చివరి రోజున రేవంత్ – కెటిఆర్ మధ్య పెద్ద స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. అయినప్పటికీ ఈ వేడి చర్చలు ఉన్నప్పటికీ, బిఆర్ఎస్ , కాంగ్రెస్ నేతలు ఇద్దరూ తమ నియోజకవర్గాల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ముందుకు సాగడానికి సుముఖత చూపడంతో కొన్ని ఆసక్తికరమైన దృశ్యాలు కనిపించాయి.సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి సీతక్కతో కూర్చొని చర్చలు జరుపుతూ కనిపించారు. మరోవైపు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో సరదాగా సంభాషిస్తూ కనిపించారు. ఇతర నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు బిఆర్ఎస్ సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డితో, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డితో ముచ్చటించారు. మంత్రి శ్రీధర్ బాబు .. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో, హరీష్ రావు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి శ్రీధర్ బాబుతో చర్చలు జరిపారు. ఈ సమావేశాల సందర్భంగా అంత వ్యతిరేకత బయట ఉన్నా.. వారి మధ్య ఎటువంటి వ్యక్తిగత విద్వేషాలు కనిపించలేదు. వారు ఎందుకు కలుసుకుంటున్నారో ఎవ రూ భావించలేదు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు..



**హైదరాబాద్ :**గతంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడిగా ఉన్న శ్రవణ్ రావు ఇవాళ సిట్ ముందు హాజరయ్యారు. ఇవాళ తెల్లవారుజామున దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న శ్రవణ్ రావు.. అనంతరం విచారణ కోసం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వచ్చారు. విచారణకు హాజరు కావాలని మార్చి 26న శ్రవణ్ రావు కుటుంబసభ్యులకు పోలీసులు నోటీసులు అందజేశారు. మూడు రోజుల తర్వాత విచారణకు హాజరు కావాలని నోటీసులో తెలిపారు.మరోవైపు పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌రావును సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆయన్ను అరెస్టు చేయొద్దని ఈ మేరకు సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఈ క్రమంలో శ్రవణ్‌ను పూర్తిస్థాయిలో విచారణ చేస్తే కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో ఎవరెవరిపై నిఘా ఉంచాలనే విషయంలో శ్రవణ్ రావు సూచన మేరకే నిందితులు ప్రభాకర్ రావు, ప్రణీత్ రావు నడుచుకున్నారనేది సిట్ ప్రధాన అభియోగం. శ్రవణ్ రావు తాను చేసిన సర్వే ఆధారంగానే పలువురిపై నిఘా ఉంచాలని ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులకు సూచించారని ప్రాథమిక ఆధారాలను బట్టి దర్యాప్తు అధికారులు నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. 2023 శాననసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చేందుకు కాంగ్రెస్ అభ్యర్థులతోపాటు వారికి ఆర్థిక వనరులు సమకూర్చుతున్న వ్యాపారులపై నిఘా ఉంచాలని శ్రవణ్ రావు సూచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. శ్రవణ్ రావును విచారించడం ద్వారా ఈ విషయాలపై స్పష్టత రానున్నట్లు భావిస్తున్నారు.

# వడగాల్పులతో అల్లాడుతున్న ఏపీ-40 డిగ్రీలు దాటిపోయిన ఎండలు



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ లో వేసవి పూర్తిగా రాకముందే ఉష్ణోగ్రతలు పతాక స్థాయికి చేరుకుం టున్నాయి. పలు జిల్లాల్లో గతంలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రం లోని 150కి పైగా మండలాల్లో ఇవాళ 40కి పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ విభాగం ప్రకటించింది. వడగాల్పుల ప్రభావం దాదాపు అన్ని జిల్లాల్లోనూ కనిపిస్తోంది. దీంతో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది.వడగాల్పుల ప్రభావం రాష్ట్రంపై అంతకంతకూ ఎక్కువవుతోంది. కోస్తాంధ్ర, రాయలసీమ అన్న తేడా లేకుండా అన్ని జిల్లాల్లోనూ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో జనం ఇళ్ల నుంచి బయటికి వెళ్లేందుకు భయపడుతున్నారు. రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా కొమరోలుతో పాటు నంద్యాల, కమలాపురంలో ఇవాళ గరిష్టంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ విభాగం ప్రకటించింది. అలాగే ఎస్ కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లాల్లో 42 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రత నమోదైంది.

మిగతా జిల్లాల్లోనూ సగటున 40 డిగ్రీలకు పైగా ఎండలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు బయటికి తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని వాతావరణ విభాగం అధికారులు సూచిస్తున్నారు. రాబోయే రోజుల్లో వడగాల్పుల తీవ్రత మరింతగా పెరిగే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే జిల్లాల్లో వడగాల్పుల కారణంగా జనం అస్వస్థతకు గురవుతున్నారు. దీంతో అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో ఎలా ఉంటుందో అన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

# టీడీపీ పదవులపై లోకేష్ ఫార్ములా రెడ్ బుక్ పేరెత్తితే గుండెపోటు

**అమరావతి:**ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇవాళ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ సభలో లోకేష్ మాట్లాడారు. కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతానని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది తమ విధానమని, పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించాలని నేతల్ని కోరారు. సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న అని తెలిపారు.

పసుపు జెండా ఎమోషన్‌పసుపు జెండా తమకు ఎమోషన్ అని, 43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నామని నారా లోకేష్ తెలిపారు. ఎన్ని కష్టాలు



వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ తమకు మాత్రమే సొంతమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనమని, మొదటి గెలుపు ఓ చరిత్ర, రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యమని చెప్పుకొచ్చారు. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడగొట్టాయని, ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయని తెలిపారు. ఆ ప్రభంజనం పేరే ఎన్టీఆర్ అన్నారు. నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం టీడీపీకి పునాది వేసారని, ఆ ముహూర్తబలం గొప్పదని లోకేష్ తెలిపారు. పునాది గట్టిదన్నారు.

# వాకర్స్ తో మాటామంతీ చిరు బండి వద్ద అల్పాహారం



**నల్లగొండ :** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం నల్లగొండ పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. వేకువజామునే లేచి ఆయన పట్టణంలోని మార్నింగ్ వాకర్స్ తో కలిసి నడిచి మాటా మంతీ గడిపారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామగిరి సెంటర్ లో రోడ్డు పక్కన సువర్ణ అనే మహిళ బండి వద్ద కోమటిరెడ్డి తన అనుచరులతో కలిసి టిఫిన్ చేశారు. తనకు ఇల్లు లేదని, ఉన్న కొద్దిపాటి భూమిపై కిరికిరి ఉండడంతో అధికారులు న్యాయం చేయడం లేదని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన మంత్రి అక్కడే ఉన్న ఎమ్మార్వోను పిలిచి సువర్ణ భూమి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి శేషమ్మ గూడెం పరిశీలించారు.

# గుంటూరు నుంచి ప్రత్యేక రైలు హాల్ట్ స్టేషన్లు ఇవే

**గుంటూరు :**వేసవి సెలవుల్లో రైల్వేకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించ డానికి, దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించాలనుకునే వాళ్ల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంటుందీ సీజన్‌లో. ఉగాది, రంజాన్ పండగలు కూడా కలిసి రావడంతో స్వస్థలాలకు బయలుదేరి వెళ్లే వారి సంఖ్య భారీగా ఉంటోంది.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తోన్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు- పలు ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ఇదివరకే ప్రకటించారు.ఇదివరకే ప్రకటించిన చర్లపల్లి- కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లకు ఇవి అదనం. మొత్తం 26 ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఏప్రిల్ 2వ తేదీన తొలి రైలు పట్టాలెక్కనుంది. ఏప్రిల్ 2 నుంచి జూన్ 25వ తేదీ వరకు ప్రతి బుధవారం రాత్రి 9:50 నిమిషాలకు చర్లపల్లి నుంచి బయలుదేరే నంబర్ 07230 ప్రత్యేక రైలు



రెండో రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు కన్యాకుమారికి చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో ఏప్రిల్ 4వ తేదీ నుంచి జూన్ 23వ తేదీ వరకు ప్రతి శుక్రవారం తెల్లవారు జామున 5:15 నిమిషాలకు కన్యాకుమారి నుంచి బయలుదేరే నంబర్ 07229 ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 11:40 నిమిషాలకు చర్లపల్లికి చేరుకుంటుంది.నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, రాకపోకలు సాగిస్తాయి.

## వర్మ బ్లాక్ మెయిలర్-వైసీపీతో టచ్ లో ముద్రగడ కూతురి షాకింగ్

**పిఠాపురం:**ఏపీలో గత ఎన్నికలకు ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోసం పిఠాపురం సీటులో పోటీ నుంచి తప్పుకున్న టీడీపీ నేత ఎస్వీఎస్ఎస్ వర్మకు అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చినా వర్మకు చంద్రబాబు ఎమ్మెల్సీ పదవి మాత్రం రాలేదు. వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వకుండా పవన్ కళ్యాణ్ అడ్డుపడుతున్నారనే ప్రచారం పిఠాపురంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం కుమార్తె, జనసేన నాయకురాలు క్రాంతి బార్లపూడి స్పందించారు. వర్మకు ఎమ్మెల్సీ రాకుండా పవన్ కళ్యాణ్ అడ్డుకుంటున్నారన్న ప్రచారానికి ఘాటు కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్సీ పదవిపై వర్మ టీడీపీతోనే తేల్చుకోవాలని, ఇందులో పవన్ కు ఎలాంటి సంబంధం లేదంటూ తేల్చిచెప్పేశారు. అంతే కాదు వర్మ అసంతృప్తిపై ఎదురుదాడి చేసేలా క్రాంతి తన ట్వీట్ లో వ్యాఖ్యలు చేశారు.పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకి పదవి



రాకపోవడానికి డిప్యూటీ సీఎం కారణం కాదని క్రాంతి తేల్చిచెప్పేశారు. అది టీడీపీసొంత వ్యవహారం అన్నారు. మీరూ మీరు తేల్చుకోవాలని సూచించారు. ఈ విషయంలో జనసేన పార్టీపై అక్కసు వెళ్లగక్కడం ఎంత మాత్రం తగదన్నారు. బహుశా మీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు నచ్చక, ముఖ్యమంత్రి మిమ్మల్ని పక్కన పెట్టారని ఎందుకు అనుకోకూడదంటూ ప్రశ్నించారు.రోగం ఒకటి అయితే మందు ఒకటి వేసిన చందంగా మీ పార్టీ మీకు ఛాన్స్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోకుండా జనసేనను ఆడిపోసుకోవడం తగునా అంటూ వర్మను క్రాంతి ప్రశ్నించారు. మీరు చేసే చర్యల వలన ప్రజలకు నష్టం కలిగిస్తున్నారని ఎప్పుడైనా తెలుసుకున్నారా? అసలే కూటమి మధ్య ఐఖ్యత విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వైసీపీకి మీ చర్యలు దోహదం చేసేలా ఉన్నాయని అన్పించడం లేదా ? ఇప్పటికే మీరు వైసీపీ లోకి వెడతారని, ఆ పార్టీ వాళ్ళతో టచ్ లో ఉన్నారని వార్తలు వస్తున్నాయన్నారు. అందుకు తగ్గట్టుగానే వైసిపి మీడియాలో మిమ్మల్ని హైలెట్ చేస్తూ కథనాలు రావడం నిజం కాదా? అని ప్రశ్నించారు.వర్మగారూ మీ వైఖరి మార్చుకోండిపిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఏ పదవి రాకపోవడానికి డిప్యూటీ సీఎం ఏ గారు కారణం కాదు. అది పార్టీ సొంత వ్యవహారం. మీరూ మీరు తేల్చుకోవాలి. ఏపై అక్కసు వెళ్లగక్కడం ఎంతమంత్రం తగదు. బహుశా మీ బ్లాక్ మెయిల్ రాజకీయాలువైసిపి రాక్షస పాలన నుంచి విముక్తి కల్పించాడనికి భేషరతుగా తెలుగుదేశం పార్టీకి కష్టకాలంలో పవన్ కళ్యాణ్ మద్దతిచ్చారని, బీజేపీని కూడా కూటమిలోకి చేర్చారని క్రాంతి తెలిపారు. టికెట్ల విషయంలో కూడా తగ్గి వ్యవహరించారన్నారు. ఫలితంగా ఎన్నో విమర్శలకు గురయ్యారన్నారు. అయినా సంయమనం కోల్పోలేదు సరికదా, కార్యకర్తలను విజయం వైపు అడుగులు వేయించారన్నారు. మీరొక్కరే త్యాగం చేయలేదండి.. జనసేన, టిడిపి, బిజెపిల్లో చాలామంది త్యాగాలు చేసారని తెలిపారు.

## ఏపీలో రేషన్ కార్డులదారులకు తీపి కబురు

**అమరావతి:**ఏపీలో రేషన్‌కార్డుదారులందరికీ ప్రభుత్వం తీపికబురు ఇచ్చింది. ఈకేవైసీ గడువును పొడిగించింది. ఈ గడువు ఈ నెల 31 నాటికి ముగియాల్సి ఉంది. దాన్ని ఇంకో నెల రోజుల పాటు పొడిగించింది. ఈకేవైసీ చేయించుకునే గడువును ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచింది. ఆ తరువాత పొడిగింపు ఉండకపోవచ్చని అధికారులు చెబుతున్నారు.నిజానికి- ఈకేవైసీ చేయించుకోవడానికి తుది గడువు ఈ నెల 31. ఈలోగా రేషన్ కార్డుదారులందరూ తప్పనిసరిగా ఈకేవైసీని నమోదు చేయించుకోవాలంటూ మొదట్లో అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను కూడా పూర్తి చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,





పౌరసరఫరాల అధికారులకు సర్క్యులర్ సైతం ఇచ్చిన విషయం తెలిసిందే.గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించిన యాప్, రేషన్ షాపులోని ఈ-పోస్ ద్వారా ఈకేవైసీని అప్‌డేట్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. రేషన్ కార్డులో పేరు ఉన్న అయిదు సంవత్సరాలు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు మినహా మిగిలిన వారందరూ కూడా ఈకేవైసీపీని పూర్తి పూర్తి చేయాల్సి ఉంటుందని సూచించారు.అనర్హులను వడపోయడానికే పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ ఈకేవైసీ ప్రక్రియను చేపట్టింది. ఒకే ఇంట్లో ఉంటూ రెండు నంబర్ల ద్వారా కార్డులను పొందడం, మరణించిన కుటుంబ సభ్యుల పేర్లను అందులో నుంచి తొలగించకపోవడం, వాళ్ల పేర్ల మీద రేషన్ సహా ఇతర సంక్షేమ పథకాల లబ్దిని పొందుతోండటం వంటివి ప్రభుత్వం దృష్టికి రావడం వల్ల ఈకేవైసీ ప్రక్రియను చేపట్టింది.అటు కేంద్ర ప్రభుత్వం సైతం దీనికి సంబంధించిన ఉత్తర్వులను గతంలో జారీ చేసింది. ప్రతి రాష్ట్రం కూడా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని సూచించింది. దీని వల్ల అర్హులకు మాత్రమే బియ్యం సహా ఇతర నిత్యావసర సరుకులు అందజేయవచ్చనేది ప్రభుత్వ ఉద్దేశం. దీనిపై కొంతకాలంగా అధికారులు కార్డుదారులకు అవగాహన కల్పిస్తోన్నారు.గడువు దగ్గర పడినప్పటికీ- ఇప్పటికీ ఆ ప్రక్రియ పూర్తి కావట్లేదనే ఫిర్యాదులు అధికారులకు అందుతోన్నాయి. కొన్ని చోట్ల ఈ-పోస్ మొరాయించడం, సర్వర్ సమస్యల వల్ల యాప్ తరచూ స్తంభించిపోతోండటం, అందులో వివరాలేవీ అప్‌డేట్ కాకపోవడం వంటి కారణాల వల్ల మరో నెల రోజుల పాటు అంటే ఏప్రిల్ 30వ తేదీ వరకు ఈకేవైసీ గడువును అధికారులు పొడిగించినట్లు తెలుస్తోంది.

## కొడాలికి సీరియస్ హైదరాబాద్ కు ఫ్యామిలీ, వైసీపీ నేతలు



**అమరావతి:**ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ నేతగా పేరున్న వైసీపీ మాజీ మంత్రి కొడాలి నాని కొద్ది రోజుల క్రితం గుండెపోటు రావడంతో హైదరాబాద్ లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. అక్కడ ప్రాథమిక పరీక్షల అనంతరం ఆయనకు గుండెలో కవాటాలు మూసుకుపోయినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు నేతలు ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కొడాలి పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నట్లు తెలుస్తోంది.కొడాలి నాని గుండె సమస్యలతో బాధపడుతూ తొలుత గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరగా.. అక్కడ ప్రాథమిక పరీక్షల అనంతరం ఆయన్ను స్టార్ ఆస్పత్రికి మార్చినట్లు తెలుస్తోంది. అక్కడికి గుడివాడ వైసీపీ నేతలతో పాటు నాని కుటుంబ సభ్యులు కూడా చేరుకున్నారు. నానికి అక్కడ మరోమారు పరీక్షలు నిర్వహించాక బైపాస్ సర్జరీ చేసే అవకాశాలున్నాయి. రెండు, మూడు రోజుల్లో నానికి బైపాస్ సర్జరీ చేస్తారని తెలుస్తోంది.కొడాని నానికి గుండె పోటు వచ్చిందని తొలుత వార్తలు రాగా ఆయన అనుచరుడు దుక్కిపాటి శశిభూషణ్ మాత్రం జస్ట్ గ్యాస్ట్రిక్ ట్రబుల్ అంటూ మీడియాకు వెల్లడించారు. గుండెపోటు అంటూ వచ్చిన వార్తలు తప్పన్నారు. కానీ ఒక రోజు తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేరుగా డాక్టర్లతో మాట్లాడి ఆయనకు గుండెపోటు వచ్చినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో వైసీపీ అధికారికంగానే ఓ ప్రకటన విడుదల చేసింది. అప్పటి నుంచీ కొడాలి అభిమానుల్లో టెన్షన్ నెలకొంది.వైసీపీ ఈ ప్రకటనలోనే కొడాలి గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపింది. త్వరలో బైపాస్ సర్జరీ నిర్వహించాలా లేక స్టంట్ వేయాలా అన్న దానిపై డాక్టర్లు చర్చిస్తునట్లు వెల్లడించింది. ఆ తర్వాత ఆయన్ను స్టార్ అస్పత్రికి తరలించి సర్జరీ నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# కడప గడపలో షర్మిలకు భారీ షాక్



**కడప :**ఏపీసీసీ చీఫ్ హోదాలో వైఎస్ షర్మిల ఏమి సాధించారు అంటే ఆమె ఏమి చెప్పుకుంటారో తెలియదు కానీ ఆమె పెర్ఫార్మెన్స్ బాగాలేదు అని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. కొంతమంది ఫుల్ సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోతే మరి కొందరు పార్టీని వీడుతున్నారు. ఒకనాడు పీసీసీ చీఫ్ గా పనిచేసి కాంగ్రెస్ ఫిలాసఫీ తో పాటు ఆ పార్టీ విధానాలు జనంలో బలంగా వినిపించిన మాజీ మంత్రి అనంతపురానికి చెందిన సాకే శైలజానాథ్ కాంగ్రెస్ ని వీడి వైసీపీలో చేరిపోయారు.చాలా మంది కాంగ్రెస్ బిగ్ షాట్స్ అయితే కాంగ్రెస్ తో తమకు పెద్దగా సంబంధం లేనట్లుగా ఉన్నారు. ఇక ఇపుడు షర్మిల సొంత జిల్లా కడప గడపలో చూస్తే భారీ షాక్ తగిలింది. ఒక కీలకమైన నాయకుడే పార్టీని వీడిపోయారు.కడపలో కాంగ్రెస్ టికెట్ మీద 2024 ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసిన ప్రముఖ మైనారిటీ నాయకుడు అఫ్జల్ ఖాన్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనకు ఆ ఎన్నికల్లో 24,500 ఓట్లు వచ్చాయి అంటే బలమైన నాయకుడి కిందనే లెక్క. మరి ఆయన ఎందుకు ఈ సీరియస్ డెసిషన్ తీసుకున్నారు అంటే షర్మిల ఒంటెద్దు పోకడలతో విసిగిపోయే అని అంటున్నారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలను పక్కన పెట్టి షర్మిల సొంత అజెండాతో ముందుకు సాగుతున్నారని చాలామంది పార్టీ వారు అభిప్రాయంతో ఉన్నారు. అందులో అఫ్జల్ ఖాన్ కూడా ఒకరు అని అంటున్నారు. ఆయన కాంగ్రెస్ లో ఉంటే ఇక కష్టమే అని ఆలోచించి తన దారి తాను చూసుకోవాలనే భావించి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.ఆయనను తెచ్చి 2024 ఎన్నికల్లో పోటీ పెట్టడం వల్లనే ముస్లిం మైనారిటీ ఓట్లలో చీలిక వచ్చి వైసీపీ కడపలో ఓటమి పాలు అయింది అన్నది ఒక విశ్లేషణ. మైనారిటీలో బలమైన నేతగా ఉన్న అఫ్జల్ ఖాన్ పార్టీని వీడడం కాంగ్రెస్ కి దెబ్బ. దానికి మించి షర్మిలకు భారీ షాక్ అని అంటున్నారు.ఇక కాంగ్రెస్ కి అసలే పెద్ద బలమున్న నాయకులు అయితే లేరు. మరి పాతిక వేల ఓట్లు తెచ్చే సామర్థ్యం ఉన్న అఫ్జల్ ఖాన్ లాంటి వారు పార్టీని వీడడం అంటే అసలే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ కి ఇది ఒక స్ట్రాంగ్ స్ట్రోక్ అని అంటున్నారుఇక కాంగ్రెస్ ని వీడిన అఫ్జల్ ఖాన్ ఏ పార్టీలో చేరుతారు అన్నది తెలియడం లేదు. ఆయన భవిష్యత్తు కార్యాచరణ అయితే తొందరలో ప్రకటించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఆయన టీడీపీలోకి వెళ్ళే చాన్స్ లేదని అంటున్నారు. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా బలమైన మాధవి రెడ్డి ఉన్నారు.దాంతో మరో నాయకుడిగా వెళ్తే సైడ్ అయిపోయినట్లే. దాంతో ఆయన వైసీపీలో ఏమైనా చేరుతారా అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే వైసీపీకి కూడా కడపలో నాయకత్వం కొరత ఉంది. మాజీ మంత్రి అంజాద్ భాషా పట్ల ప్రజలలో వ్యతిరేకత ఉంది. ఆయన వ్యతిరేకత వల్ల కూడా 2024 ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు ప్రత్యేకించి ముస్లిం సామాజిక వర్గంలో ఆయనకు పట్టు తగ్గుతోంది.దాంతో వైసీపీ కొత్త ముఖం కోసం చూస్తోంది అని అంటున్నారు. పైగా ఆయన గతంలో వైసీపీలో ఉన్న వారే. తమ బలం ఏంటో నిరూపించుకున్న వేళ వైసీపీలో చేరితే ఆయనకు మంచి ఆదరణ దక్కే చాన్స్ ఉందని అంటున్నారు. వైసీపీ కూడా ఈసారి కొత్త ముఖాలను పరిచయం చేయాలని అనుకుంటోంది. దాంతో అఫ్జాన్ ఖాన్ వైసీపీలో చేరవచ్చు అన్న చర్చ అయితే ఉంది.

# కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు


**విజయవాడ:**వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో తిరిగి ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుండటం, ఆ బిల్లుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతు ప్రకటించడంపై ముస్లింలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. వక్ఫ్ సవరణ బిల్లును నిరసిస్తూ ఈ రోజు విజయవాడలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంతేకాకుండా రంజాన్ సందర్భంగా ప్రభుత్వమిస్తున్న ఇఫ్తార్ విందులను బాయ్ కాట్ చేస్తూ తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అఖిల భారత ముస్లిం లాబోర్డు పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందులను ముస్లింలు బహిష్కరిస్తున్నట్లు స్థానిక ముస్లిం సంఘాల నేతలు చెబుతున్నారు.కేంద్రం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం సంఘాల నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును బహిష్కరిస్తున్నారు. ఏలూరు, గుంటూరు, విశాఖపట్నం సహా పలు ప్రాంతాల్లో ప్రభుత్వం



ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులను ముస్లింలు బహిష్కరించారు.నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు.ఏలూరులో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు హాజరుకాలేదు. జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ వైస్ చైర్మన్, టిడిపి నాయకులు అక్బర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ లో కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా జోక్యాన్ని ముస్లింలు సహించరని అందుకే ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందును బహిష్కరించినట్లు కలెక్టర్ వెట్రి సెల్వికి తెలిపారు. ముస్లింలకు జరుగుతున్న అన్యాయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురావడానికి తాము 10 మంది వచ్చామని చెప్పారు.ఈ సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని టీడీపీ ముస్లిం నేతలు కలెక్టర్‌ను కోరారు.

ప్రభుత్వాల పెత్తనం సరైనదికాదని, వక్ఫ్ భూముల స్వతంత్రతను కాపాడాలని ముస్లింలు డిమాండ్ చేస్తున్నారు.ఇది ముస్లింల హక్కులకు భంగం కలిగించే అంశమని ముస్లిం సంఘాలు చెబుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు కూటమి ప్రభుత్వం మద్దతు ఉపసంహరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సంఘాలు నిరసనలు ఉద్యమం చేపట్టాయి.వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై ముస్లింల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మద్దతు ప్రకటించడంతో ప్రభుత్వ ఇఫ్తార్ విందులను ముస్లింలు బహిష్కరిస్తూ నిరసనలు చేపడుతున్నారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాల్సి ఉంది.

# చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తా



**అమరావతి:**వైసీపీ నేత అంబటి రాంబాబు సీఎం చంద్రబాబు లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేసారు. ఎన్టీఆర్ మరణంతోనే టీడీపీ చనిపోయిందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న టీడీపీ చంద్రబాబు వెన్ను పోటు నుంచి పుట్టిన పార్టీగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ టీడీపీ ఏర్పాటు చేసే సమయంలో చంద్రబాబు ఎక్కడ ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేసారు. అవకాశ వాద రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన నేతగా విమర్శించారు. ఏనాడైనా తెలుగుదేశం జెండా ఒంటరిగా ఎగిరిందా అని అంబటి ప్రశ్నిం చారు. ఇతర పార్టీల జెండాలు పక్కన పెడితే కానీ టీడీపీ జెండా ఎగరలేదని ఎద్దేవా చేసారు.అంబటి వ్యాఖ్యలుచంద్రబాబు తెలుగు దేశం కు ఒంటరిగా ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేదని అంబటి పేర్కొన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ చేయాలని అనుకున్నాం, కానీ ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత చూస్తే చేయలేకపోతున్నామని అంటున్నారని చెప్పుకొచ్చారు. సిద్దాంతాలతో పని లేకుండా అధికా రమే పరమావధిగా ఎవరితోనైనా జత కడతారని విమర్శించారు. అధికారం కోసం బీజేపీతో, తరువా త కమ్యూనిస్ట్ లతో, మళ్ళీ బీజేపీతో, ఇప్పుడు జనసేనతో జత కట్టారన్నారు. అవసరం తీరిన తరువాత ఆ పార్టీలను పక్కకుతోసేయడంలో చంద్రబాబు దిట్ట అంటూ అంబటి ధ్వజమెత్తారు. ఇక, చంద్రబాబు వారసత్వంను లోకేష్ రాజా పుణికిపుచ్చుకున్నారని విమర్శించారు.గత ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని విపరీతంగా సంపాదించారని అంబటి ఆరోపిం చారు. ఇప్పుడు మళ్ళీ మంత్రి అయిన తరువాత అధికార మదంతో మాట్లాడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేసారు. తన రెడ్‌బుక్ చూసి గుండెపోటు, బాత్రూమ్‌లో జారి పడిపోతున్నారంటూ వ్యం గ్యంగా మాట్లాడుతున్న లోకేష్ కు ముందుంది ముసళ్ళ పండుగ అని వ్యాఖ్యానించారు. ఈ రోజు వేధింపులకు గురవుతున్న ప్రతి ఒక్కరూ తమ బుక్కుల్లో లోకేష్ పేరు రాసుకుంటున్నారని అంబటి చెప్పుకొచ్చారు. కాంట్రాక్టర్‌ల కోసం పోలవరంను తాకట్టుపెట్టారని అంబటి విమర్శించారు. దయాఫ్రం వాల్ వేసే సిన తరువాత జగన్ కాఫర్ డ్యాంలను క్లోజ్ చేయలేదంటూ అర్థంలేని మాటలు మాట్లాడారని గుర్తు చేసారు.అధికారంను అడ్డం పెట్టుకుని దోచుకోవడం, జనానికి పంచడం, ఓట్లు కొనుగోలు చేయ డం చంద్రబాబుకు అలవాటని అంబటి మండిపడ్డారు. పోలవరం నిధులు ప్రభుత్వానికి మళ్లించి నట్లు రుజువు చేస్తే చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తానని అన్నారు. పోలవరాన్ని సర్వనా శనం చేసింది చంద్రబాబుయే నని విమర్శించారు. పోలవరం నిర్మాణం సమయంలో రాష్ట్ర ప్రభుత్వమే పోలవరానికి ముందుగా డబ్బులు ఖర్చు పెట్టిన తరువాత కేంద్రం రీయింబర్ చేయడానికి కేంద్రంతో చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.

# భక్తులకు బిగ్ అలర్ట్, దర్శనంలో తాజా మార్పులు


**తిరుమల:** టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. సామాన్య భక్తులకు మేలు చేసేలా దర్శనం లో సాంకేతికత ను వినియోగిస్తోంది. వేసవి రద్దీ వేళ బ్రేక్ దర్శనాల్లో ఐఏఎస్, ఐపీఎస్ ల సిఫారసు లేఖలను రద్దు చేయాలని భావిస్తోంది. అదే సమయంలో బ్రేక్ దర్శనాలు సుదీర్ఘంగా సాగుతున్న వేళ..సామాన్య భక్తులు ఇబ్బంది పడుతున్న అంశం పైన టీటీడీ ఫోకస్ చేసింది. అందులో భాగంగా వచ్చే వారం నుంచి బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పు చేస్తూ.. పైలెట్ ప్రాజెక్టుగా అమలు కు శ్రీకారం చుట్టనుంది.టీటీడీ తాజా నిర్ణయంటీటీడీ కొత్త నిర్ణయాల అమలుకు కసరత్తు చేస్తోంది. తిరుమలలో బ్రేక్ దర్శనాల కోసం ఒత్తిడి పెరుగుతోంది. తాజాగా తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను ఆమోదిస్తుండటంతో బ్రేక్ దర్శనాలకు ఎక్కువ సమయం పడుతోంది. దీంతో, సామాన్య భక్తులకు ఇబ్బందులు ఎదురవుతా యని గుర్తించారు. దీంతో, బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పులు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా వచ్చే వారం నుంచి శని, ఆది వారాల్లో రద్దీ ఎక్కువగా ఉండే రోజులు కావటంతో గతంలో నిర్వహించిన విధంగా ఉదయం ఆరు గంటల నుంచి బ్రేక్ దర్శనాలు ప్రారంభించాలని తాజాగా నిర్ణయం తీసుకున్నారు.కొద్ది రోజుల క్రితం జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో వచ్చిన ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం అమలుకు సిద్దం అయ్యారు. ప్రస్తుతం తిరుమలలో ఏపీ నుంచి ఏపీ ప్రజాప్రతినిధుల ద్వారానే 1,800 నుంచి 2 వేల వరకు బ్రేక్ దర్శనాలకు టికెట్లు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఐఏఎస్, టీటీడీ ఉద్యోగులు, కేంద్ మంత్రులు, సీఎంవోలు.. ఇలా మరో వెయ్యి నుంచి 1,500, టీటీడీ బోర్డు చైర్మన్, సభ్యులకు 580, స్వయంగా వచ్చే వీఐపీలు, టీటీడీ అధికారులు, దాతలకు కలిపి మరో 600 టికెట్లు, శ్రీవాణిట్రస్టుకు విరాళాలిచ్చే భక్తులకు 1,500 బ్రేక్ టికెట్లు



ఇస్తున్నారు. ఇలా వీఐపీ బ్రేక్ దర్శనాలు రోజుకు దాదాపు 7 వేల నుంచి 7,500 వరకు వెళ్లిపోతున్నాయి. ప్రస్తుతం వీరందరికీ దర్శనం చేయించడానికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సమయం తీసుకుంటు న్నట్లు చెబుతున్నారు.

దీంతో, బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు చేయాలని టీటీడీ నిర్ణయించింది. అదే సమయంలో వేసవి రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో.. కొందరి సిఫారసు లేఖలను రద్దీ కాలం పూర్తయ్యే వరకూ రద్దు చేయాలని భావిస్తోంది. దీంతో.. ఏప్రిల్ 5వ తేదీ నుంచి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, స్థానిక అధికారులు, ప్రభుత్వ సంస్థలకు ఇచ్చే సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాన్ని రద్దు చేయనున్నారని తెలుస్తోంది. కేవలం స్వయంగా వచ్చే అధికారులకు మాత్రమే అవకాశం కల్పిస్తారని సమాచారం. ఈ అంశం పైన టీటీడీ ప్రభుత్వా నికి సమాచారం ఇచ్చినట్లు చెబుతున్నారు. ఒకే రద్దు చేయకుండా చేయాలని భావిస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ అభిర్భావ దినోత్సవం



**నమస్తే భారత్,, 29/3/2025 నారాయణపేట జిల్లా :** సందర్భంగా పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మక్తల్ మున్సిపాలిటీ నందు బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి న పేదల దశను మార్చిన అరుదైన పాలకుడు ఆయన పథకాలు దేశానికి ఆదర్శవంతం చేసిన నటసార్వభౌమ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మక్తల్ నియోజకవర్గంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి మరియు ఆంజనేయులు అక్షయ్ కుమార్ రెడ్డి వెంకటేష్ టిడిపి దాసరిపల్లి కృష్ణ దాసరిపల్లి ఆశప్ప కాజా పాషా రవి శంకర్ నారాయణ రవి తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

## టి ఆర్ ఈ లైన్ మెన్‌కు రమేష్, గౌడ్, కు, సన్మానం



**మహబూబ్నగర్ :**విద్యుత్ శాఖలో పనిచేస్తున్న, రమేష్ గౌడ్ గత 10 సంవత్సరాల నుండి టి ఆర్ ఈ లైన్ మెన్ నుండి , ఎల్ఐ, ప్రమోషన్ పొంది మహబూబ్నగర్ కు బదిలీ అవ్వడం అవ్వడం జరిగింది తోటి కార్మికులు పూలమాలతో శాలువాతో తోటి కార్మికులు రాము. నరసింహ. రమేష్. ఆనంద్. సర్ఫుదిన్. బాలకృష్ణ వంశీ. అశోక్. తిలక్ శరణప్ప రమేష్ గౌడ్ కు సన్మానం ఇవ్వడం జరిగింది

## నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు



**కూకట్ పల్లి :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపే టలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో ముందస్తు ఉగాది సంబురాలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగింపుగా బాల్య దశ నుంచే విద్యా ర్థుల్లో మన సంస్కృతి, సాంప్రదాయాలను ఎల్ల వ్పుడూ కొనసాగించే ఆలోచనతో ఉగాది పండుగ ప్రాముఖ్యత. కొత్త తెలుగు సంవత్సరాది గురించి విద్యార్థులకు చాటి చెప్పే విధంగా శనివారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది సంబురాలు నిర్వహించారు. ఉగాది ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. రుచులతో ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. హెచ్.ఎం ఎం.జ్యోతిరాణి విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. టీచర్ జర్పల పద్మ, ఎండీమ్ నిర్వహాకులు సరోజ, పార్వతిలు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ అందరి జీవితాలలో సుఖసంతోషాలు చేకూర్చాలి

**మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్**
**మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ముందస్తుగా ఈద్ వేడుకలు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిక అయిన భారత దేశంలో ప్రతి పండుగ మనందరి జీవితాల్లో ఆనందాల హరివిల్లును కురిపిస్తాయి అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్త గూడెం మున్సిపాలిటీ 12 వార్డులో నుంచి సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని శనివారం మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ముందస్తుగా "ఈదుల్ ఫిత్ర్" పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకోవాలని అప్పుడే సమాజంలో శాంతి సామరస్యం వెల్లివిరుస్తుందని అన్నారు. ముఖ్యంగా రంజాన్ ఉపవాసాలు మనిషిలో దైవభీతి సహనం సాటి మనిషి పట్ల సానుభూతి దయా జాలి పడి పెంపోదిస్తాయని ద్వేషం పగ ప్రతీకారం మంచిది కాదని అన్నారు. దేవుడు ఇచ్చిన దాంట్లో ఇతరులకు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒకరినోకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశం శాంతికి సామరస్యానికి నిలయం కావాలని అందరూ కలిసి మెలిసి ఉండాలని ప్రార్థన చేసారు.
ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు ప్రసన్న, విజయలక్ష్మీ, సరస్వతీ, నీలా, శిరీషా, రాణి, సల్మా, నసరుత్, అనితా, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం

**జిల్లాలో ఉన్న హెూంగార్డు సిబ్బందితో సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న వారి సమస్యలు అడిగి తెలుసుకున్న ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్**



**నమస్తే భారత్ సిద్దిపేట :** యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యంహెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులము, మన కుటుంబం పోలీస్ కుటుంబంఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ తెరువు ఎవరు వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దుఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ లియూ నిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు/ ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు.ఈ దర్బార్ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ బాలకృష్ణ, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సత్య భూపాల్, మరియు సిద్దిపేట హెూంగార్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఏఆర్ కానిస్టేబుల్ ప్రవీణ్, హెూంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్



**సిద్దిపేట :** పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారుపోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారుఅధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలిప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారుఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలిఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారుఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు
పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారురాయపోల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు
పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు(విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుప రుచుకో వాలని సూచించారువిజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు
సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారురోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారురోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పె క్టర్లు శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, మరియు ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఉగాది పండుగ సందర్భంగా పేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ



**మహబూబాబాద్ :**స్థానిక జిల్లా కేంద్రంలోని అనంతారం శివారు మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఉగాది పండుగను పురస్కరిం చుకొని స్కూల్లో పనిచేసే అటెండర్లు మరియు స్కావెంజర్లకు తెలుగు ఉపాధ్యా యురాలు అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జీవన వీణ రచయిత్రి కీర్తన రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. ఇటీవల జరిగిన జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన లక్కినేని సత్యనారాయణను పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు కోచ్ షమీఉద్దీన్ శాలువ పూలబొకేలతో ఘనంగా శనివారం సన్మానించారు. ఈసంధర్భంగా లక్కినేని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎందుకంటే దేశ భవిష్యత్తు యువతి యువకుల పైనే ఆధారపడి ఉందని యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉన్నట్టు అని అన్నారు. షమీఉద్దీన్ కోచ్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ నెగ్గడం అదేవిధంగా ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతి యువకులను రాష్ట్ర జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యెర్రా కామేష్, మారపాక రమేష్, నున్న శివ, అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తక్షణమే ఏర్పాటు చేయాలి

**కురవి మండల తాసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేత**
**ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచి చర్యలు తీసుకోవాలి**
**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్.ఎస్.ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివ వర్మ**



**కురవి :**మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నేతలు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్.ఎస్.ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివ వర్మ మాట్లాడుతూ, కురవి మండల పరిధిలో వేలాది గిరిజన విద్యార్థులు ఉన్నా, ఇంటర్మీడియట్ విద్య కోసం ఇప్పటికీ వారు మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వాణిజ్య ప్రయోజనాలకు కాకుండా విద్యా అవసరాల కోసం ఉపయోగించాలి. అదే ప్రదేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే వేలాది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అయినా విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించి తక్షణమే కురవి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం ఎంతో అవసరమని, అలా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం మేము నిద్రాహారాలు మానుకుని ఉద్యమిస్తాం. ఇది మా హక్కు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తట్టుకోలేం! అంటూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్, రమేష్, ప్రకాష్, విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యను వ్యాపారంగా కాక, హక్కుగా చూడాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

## రంజాన్ ప్రార్థనలకు ఏర్పాట్లు

**పాతబస్తీలో భారీ బందోబస్తు**

**హైదరాబాద్,మార్చి29:** రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 31న ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లింలు తరలిరానున్న మీరాలం ఈద్గా, మక్కామసీదు, పాతబస్తీలోని చౌక్ మసీదు, వజీర్‌అలీ మసీదు, హాఫీజ్‌డంకా మసీదు, అఫ్జల్‌గంజ్ జామా మసీదు, సిద్దిఅంబర్ బజార్ మసీదులతోపాటు మాసాబ్‌ట్యాంక్‌లోని హాకీ స్టేడియం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెవెన్ టూంబ్స్, లంగర్‌హౌజ్, సికింద్రాబాద్, మాదన్నపేట్, కొత్తపేట్, కులీకుతుబ్‌షా స్టేడియం, ఎన్టీఆర్ స్టేడియంలతో పాటు వివిధ ఈద్గాలు, మైదానాల్లో ప్రత్యేక నమాజ్‌లు సాగుతాయి. రంజాన్ పండుగ భారత్‌లో సోమవారం జరుగనుందని సమాచారం. తెలంగాణలో కూడా అదేరోజు జరపాలని మతపెద్దలు నిర్ణయించారు. పండగ నిర్ధారణకు హేతువైన నెలవంక దర్శనంతో ఈదుల్ ఫితర్‌కు సిద్ధం అవుతారు.

## ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపిన

### వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**వరంగల్ :**వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని వారి ఆశలు, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల ందరికీ మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మాజీ విలేకరి మృతదేహం పై నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు



**గార్ల :**మహబూబాబాద్ జిల్లా గార్ల మండల సీనియర్ మాజీ విలేకరి యాకూబ్ జాని మృతదేహం పై పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న మండల జర్నలిస్టులు.అనంతరం ఐజేయూ కమిటీ కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాలకు 6 వేల రూపాయలను ఐజేయూ జిల్లా అధ్యక్షులు చింతలూరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు నేలం శ్రీనివాస్, కార్యదర్శి రూపన్ శంకర్, జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, షేక్ బుడాన్,తోడేటి రాము చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు, విలేకరుల బృందం, సిపిఎం జిల్లా కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులుపాల్గొన్నారు

## అక్రిడేషన్ కార్డులు.. మరో మూడు నెలల పొడిగింపు నిర్మల్ జిల్లా డిపిఆర్ఓ. విష్ణువర్ధన్



**నిర్మల్ జిల్లా :**ప్రభుత్వ ఉత్తర్వుల ఆదేశానుసారం మార్చి 31 గడువు ముగియడంతో జూన్ 30 వరకు కాల పరిమితి పెంచారని ఐ అండ్ పి ఆర్ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్ ఆదేశాలు జారీ చేశారని డిపిఆర్ఓ విష్ణువర్ధన్ ఈ అవకాశాన్ని అక్రిడేషన్ కార్డు కలిగి ఉన్న విలేకరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సు రాయితీ కొరకు అక్రిడేషన్ కార్డులను డిపి ఆర్ ఓ కార్యాలయంలో స్టిక్కర్లను అతికించుకోని బస్సు పాసులను రెన్యువల్ చేసుకోవాలని విలేకరులు కోరారు.

## స్నేహభావం, ఐక్యతకు నిదర్శనం రంజాన్ ఇఫ్తార్ విందు మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్

**ఫరూఖ్ నగర్ జామియా మస్జీద్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి**
**బీఆర్ఎస్ నాయకుడు పిల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు పట్ల సంతోషం**



**షాద్ నగర్ మార్చ్ 29:**స్నేహభావానికి, మన ఐక్యతకు నిదర్శనం రంజాన్ ఇఫ్తార్ విందు అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. శనివారం ఫరూఖ్ నగర్ జామియా మస్జీద్ వద్ద బీఆర్ఎస్ నాయకుడు పిల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లింల అత్యంత పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేసుకోవడం ఇస్లాం సంప్రదాయమని, ఉపవాస దీక్షలను విరమించి ఫలహారాలను స్వీకరించే పవిత్ర సమయాన్ని ఇఫ్తార్ గా భావిస్తారని అన్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు, సమాజ సభ్యులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం మన ఐక్యతకు నిదర్శనమని,



తెలంగాణ ప్రాంతంలో కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకునే సంప్రదాయం ఉందని అభిప్రాయపడ్డారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి తమ భక్తిని, చిత్తశుద్ధిని చాటిన ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మజీద్ వద్ద ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం పట్ల పిల్లి శేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, సీనియర్ నాయకులు ఆకుల శ్రీశైలం, మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

**కావలసిన పనులకు నిధులు పెంచాలి**
**ఆరు గ్యారంటీలు నీటి మూటలేనా**
**ప్రజలను ఎంతకాలం మభ్య పెడతారు**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు పెంచి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం మంచికంటి భవన్ లో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జలాలు సాధించడం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా గోదావరి నీళ్ళు ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు. గోదావరికి గండి కొట్టడం వల్ల ఉపయోగం లేదన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలను భ్రమలకు గురి చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిన నిధులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.6ఆరు గ్యారంటీల పై సమరశంఖం పూరించనున్న సిపిఎం..."ఆరు గ్యారంటీలు నీటి మూటలేనా..?ప్రజలను ఎంతకాలం మభ్య పెడతారని పోతినేని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రభుత్వ హామీల అమలుకోసం పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా సాగునీటి ప్రాజెక్టులు ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక నిధులు సాధించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. ప్రతి గ్రామానికి వెళ్ళి సిపిఎం కార్యకర్తలు సమస్యలు అధ్యయనం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలనర్సారెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి, వీర్ల రమేష్, నిమ్మల వెంకన్న, మర్మం చంద్రయ్య, గద్దం స్వామి, ముదిగొండ రాంబాబు, గద్దల శ్రీనివాస్, ఎస్ ఏ నబి, భూక్యా రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, యాసా నరేష్, సాంబశివరావు, మోరంపూడి శ్రీనివాసరావు, మండల కార్యదర్శులు పాయం నర్సింహారావు, మచ్చ రామారావు, ఆలేటి కిరణ్, పాకాలపాటి వెంకట్రావు, తులసీ రాం, వాంకుడోత్ కోబల్, దుబ్బ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తా

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**దీక్ష శిబిరాన్ని సందర్శించిన సిపిఐ నాయకులు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కలం కార్మికులకు ఇళ్లస్థలాలతోపాటు ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని గత కొద్దిరోజులుగా మున్సిపల్ పరిధిలోని గంగాబిషన్ బస్తీ ఏరియాలో చేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల దీక్ష శనివారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. ఈ దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే సాంబశివరావు సందర్శించి మాట్లాడారు. గతంలో జర్నలిస్టుల కొరకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు కేటాయించబడిన భూమి ఎవరికి ఇవ్వబడదని పేర్కొన్నారు. కేటాయించిన భూమిని పంపిణీ చేసేందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో పలుమార్లు మాట్లాడడం జరిగిందని వివరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు విడుదల చేయడంతో పాటు అర్హత కలిగిన వారందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లుగా చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుల కొరకు కేటాయించిన భూమి వారికి చెందుతుందని పంపిణీకి కొన్ని సమస్యలు ఉండడం వల్ల వాటిని అధిగమించి ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో పాటు సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కూనంనేనికి జర్నలిస్టుల సన్మానం.. జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టంగా మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. జర్నలిస్టుల పట్ల ఎమ్మెల్యే అభిమానాన్ని చూపి అసెంబ్లీలో మాట్లాడడం పట్ల కృతజ్ఞతగా ఆయనను శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఇళ్ల స్థలాల కొరకు జర్నలిస్టులు చేస్తున్న దీక్ష శిబిరం వద్ద మీడియా మిత్రులు ఘనంగా సన్మానించడం జరిగింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని గట్టిగా మాట్లాడడం శుభ సూచకమని మీడియా మిత్రులు పేర్కొన్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా కూనంనేని జర్నలిస్టుల సంక్షేమం కొరకు కృషి చేయడం అభినందనీయమని కలం కార్మికులు అన్నారు.

## ఉగాది వేళ నవ సంకల్పానికి నాంధి పలకాలి



**తొర్రూరు :**ఉగాది పర్వదినం సందర్భంగా నవ సంకల్పానికి నాంది పలకాలని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని పాటి మీది ఆలయంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగాన్ని బ్రాహ్మణ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.విశ్వా వసు నామ సంవత్సరం ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుందని తెలిపారు. ఉగాది లో ముఖ్యమైనది షడ్రుచుల సమ్మేళనం అని, జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను ఒకే విధంగా స్వీకరించాలని విషయాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. ఉగాది నాటి ఆచారాల్లో పంచాంగ శ్రవణం ముఖ్యమైనదని, సంవత్సరంలో జరగబోయే శుభాశుభాలు, లాభనష్టాలు, ఆదాయ ఫలితాలు, వర్షపాతం, పంటలు, వ్యక్తుల జాతక ఫలితాలు, అనేకానేక విషయాలు పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చున్నారు.బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏటా ఉగాది పంచాంగాన్ని ప్రజల ముందుకు తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, తొర్రూరు మండల బ్రాహ్మణ సమితి అధ్యక్షులు ఓలేటి లక్ష్మీణాచార్యులు, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కాటూరి కృష్ణమాచార్యులు, గోవర్ధనం రామాచార్యులు, కొల్లావజ్జుల రమేష్ శర్మ, వేన్నప్ప మోహన్ శర్మ, వివి శర్మ, రేణిగుంట్ల శివశర్మ,, కైంకర్యం క్రాంతికుమార్ ఆచార్యులు, అడ్లూరి సోమేశ్వర శర్మ, అలహరి శ్యాంసుందరాచార్యులు, కురికాల శేషు, అన్నా వజ్జుల రాంబాబు లు పాల్గొన్నారు.

## మహిళలకు సంకల్ప ఎక్సెలెంట్ అవార్డు లను అందజేత




**నారాయణ పేట్ జిల్లా :**సంకల్ప ఫౌండేషన్ హైదరాబాద్ తెలంగాణ వారు ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే 2025 సందర్భంగా వివిధ విభాగాల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు సంకల్ప ఎక్సెలెంట్ అవార్డు లను అందజేసినారు ఇట్టి కార్యక్రమం నందు నారాయణపేట పట్టణానికి చెందిన కుమారి రోహిణి లాహోటి మెకానిక్ విభాగము నందు ఉమెన్ ఇన్ ఆటో కేర్ అవార్డుని అందుకొని అందరి ప్రశంసలు పొందారు.ఇదే విధంగా బాయికాడి మాధవి రమేష్ గారు సోషల్ వర్కర్ విభాగము నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఇట్టి అవార్డును అందుకున్నారు .మన నారాయణపేట పట్టణానికి చెందిన ఇద్దరికీ బెస్ట్ వర్కర్ అవార్డు రావడం సంతోషదాయకం. ఈ అవార్డులను రోజి గారు అందజేసినారు. ఆడవారు అబలలూ కాదు సబలలని అన్ని రంగాల్లో వారు రాణిస్తారని అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమం నందు రిటైర్డ్ జడ్జ్ ఇందుమతి గారు సురేఖ గారు ప్రొఫెసర్ మరియు సైన్సిస్ట్ డాక్టర్స్ పాల్గొని వీరిద్దరిని మెచ్చుకున్నారు.అదేవిధంగా పట్టణానికి చెందిన మేకల బాలమని గారు చేనేత విభాగానికి గాను అవార్డును అందుకున్నారు.

## జిల్లా ప్రజలకు విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు : ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐ పి యస్



**నారాయణపేట్ జిల్లా :**ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ %ఖూా% ఒక ప్రకటనలో మాట్లాడుతూ.నారాయణపేట జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విశ్వా వాసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ తెలిపారు. తీపి, చేదు, కష్ట, సుఖాలు తెలిసిందే జీవితం అని, ఆ జీవితంలో ఆనందోత్సాహాలు పూయించెందుకు ఉగాది వచ్చిందన్నారు. కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంతోషంగా ఉగాది పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎస్పీ కోరారు. ప్రజలంతా సంతోషంగా తమ పండుగలను జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# కష్టకాలంలో పార్టీకి సేవలందించిన దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**–చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కందిక ప్రవీణ్ కుమార్**



**చెన్నారావుపేట: 29 మార్చి** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఓరుగల్లు గడ్డ చేసిన పోరాటాలు ఎన్నో మరెన్నో.అలాంటి గడ్డపై నర్సంపేట నియోజకవర్గం ప్రాంతానికి ఎనలేని గుర్తింపు ఉంది.కాంగ్రెస్ పార్టీకి పదవి ఉన్న లేకున్నా ఎనలేని సేవలను అందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంత్రి ఇవ్వాలని నియోజకవర్గ పార్టీ నాయకులు ప్రజలు కోరుతున్నారు.శనివారం చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కందిక ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ:ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించే దొంతికి మంత్రి పదవి ఇవ్వాలన్నారు. అలాగే గతంలో ఇండిపెండెంట్ క్యాండెట్ గా పోటీ చేసి దొంతి మాధవ రెడ్డి తన సత్తా నర్సంపేట గడ్డపై నిరూపించాడని, ఆనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పరిస్థితుల్లో ఎన్నో కష్టాలను నష్టాలను ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీని వీడకుండా ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ నమ్ముకున్న ప్రజల కోసం–పార్టీ కోసం నిలబడ్డాడని, అహర్నిశలు కష్టపడుతూ 40 సంవత్సరాల నుండి ఒకే పార్టీలో ఉంటున్న దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మనస్సు పూర్తిగా నియోజకవర్గ ప్రజలు, నాయకులు కోరుకుంటున్నామని తెలిపారు.నర్సంపేట నియోజవర్గానికి ఇప్పటివరకు ఒక్క మంత్రి పదవి కూడా రాలేదని, పార్టీ మారిన వాళ్లకు మంత్రి పదవులు ఇవ్వడం కంటే పార్టీ కోసం జనం కోసం పనిచేసే దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇదే మా నర్సంపేట నియోజవర్గ ప్రజలందరి విన్నపమని తెలియజేశారు

# కూల్ డ్రింక్స్‌తో నోటి క్యాన్సర్ ముప్పు..

## తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. కానీ నేటి ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా యువతరం కూల్ డ్రింక్స్, స్వీట్ డ్రింక్స్ అంటూ తీపి పానీయాలకు బానిసలవుతున్నారు. వీటివల్ల కలిగే అనర్థాల గురించి తెలిసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. తాజాగా జరిగిన ఒక అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజుకు ఒక్క తీపి పానీయం తాగే మహిళలకు నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఐదు రెట్లు ఎక్కువ అని తేలింది!

నోటి కుహరంలో ఏర్పడే క్యాన్సర్ మహిళల్లో వేగంగా పెరుగుతోందని వాషింగ్టన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా పొగత్రాగని, మద్యం సేవించని యువతుల్లో ఈ క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు కావడం వైద్య నిపుణులను సైతం ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి ప్రధాన కారణం ఆహారపు అలవాట్లేనని పరిశోధకులు చెబుతున్నారు.

జమా ఓటోలారిన్జాలజీ–హెడ్ అండ్ నెక్ సర్జరీ జర్నల్‌లో ప్రచురించబడిన ఈ అధ్యయనం ప్రకారం, తీపి పానీయాలకు పెద్దపేగు , జీర్ణశయాంతర క్యాన్సర్‌లతో సంబంధం ఉందని తెలిపింది. కానీ, తల, మెదడు క్యాన్సర్‌లతో వాటి సంబంధంపై ఇప్పటివరకు పెద్దగా పరిశోధనలు జరగలేదు. ఈ నేపథ్యంలో వాషింగ్టన్ విశ్వవిద్యాలయం చేసిన ఈ అధ్యయనం ఎన్నో ఆసక్తికర విషయాలను వెల్లడించింది.అయితే "నోటి కుహర క్యాన్సర్.. రొమ్ము , పెద్దపేగు క్యాన్సర్ కంటే తక్కువ . ప్రతి సంవత్సరం 100,000 మందికి 4-4.3 కేసులు నమోదవుతున్నాయి. అయితే, పొగత్రాగని, మద్యం సేవించని మహిళల్లో నోటి కుహర క్యాన్సర్ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది" అని అధ్యయన ప్రధాన రచయిత , వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ యొక్క ఓటోలారిన్జాలజీ హెడ్ అండ్ నెక్ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రిటనీ బార్బర్ పేర్కొన్నారు.తీపి పదార్థాలు నేరుగా క్యాన్సర్‌కు కారణం కానప్పటికీ, వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. ఊబకాయం అనేక రకాల క్యాన్సర్లకు ముఖ్యంగా నోటి క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, తీపి పానీయాలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో మంట, డయాబెటిస్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇవి కూడా క్యాన్సర్‌కు కారణమయ్యేవే అని చెబుతున్నారు.నోటి క్యాన్సర్ అంటే ఏమిటి?నోటి క్యాన్సర్ మీ నోటి లోపల ఏర్పడుతుంది. ఇది పెదవులు, చిగుళ్ళు, నాలుక, బుగ్గలు, నోటి పైకప్పు లేదా నోటి దిగువ భాగంలో ఎక్కడైనా సంభవించవచ్చు. సాధారణంగా నోటిలో వచ్చే సమస్యల్లాగే ఇది కూడా మొదలవుతుంది. తెల్లటి మచ్చలు లేదా రక్తస్రావం అయ్యే పుండ్లు వంటివి కనిపిస్తాయి. కానీ సాధారణ సమస్యలకు, క్యాన్సర్‌కు మధ్య తేడా ఏమిటంటే, ఈ మార్పులు రెండు వారాల్లో తగ్గవు. చికిత్స చేయకుండా వదిలేస్తే, నోటి క్యాన్సర్ మీ నోరు , గొంతు నుండి తల , మెడలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నోటి కుహర క్యాన్సర్ నిర్ధారణ అయిన ఐదేళ్ల తర్వాత 63 శాతం మంది మాత్రమే జీవించి ఉన్నారు. అందుకే, నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం.

నోటి క్యాన్సర్ సంకేతాలు, లక్షణాలు:నోటి క్యాన్సర్‌కు సంబంధించిన అనేక సంకేతాలు , లక్షణాలు సాధారణ సమస్యలు లేదా నోటిలో వచ్చే మార్పులుగా పొరబడే అవకాశం ఉంది.పెదవిపై లేదా నోటి లోపల పుండ్లు సులభంగా రక్తస్రావం అవుతాయి, రెండు వారాల్లో నయం కావు. నోటిలో కారణం లేకుండా రక్తస్రావం అవడం. ముఖం , మెడపై లేదా నోటిలో తిమ్మిరి, నొప్పి లేదా సున్నితత్వం కనిపించడం. నమలడం లేదా మింగడం, మాట్లాడటం లేదా దవడ లేదా నాలుకను కదిలించడంలో ఇబ్బంది. కారణం లేకుండా బరువు తగ్గడం. దీర్ఘకాలిక దుర్వాసన రావడం వంటి లక్షణాలు కన్పించవచ్చు. కాబట్టి, వీటిని తేలికగా తీసుకోకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.

అనారోగ్యాల పాలు చేస్తున్న తీపి పానీయాలు తాగడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. నోటిలో ఎలాంటి మార్పులు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించండి. ముందు జాగ్రత్తలు తీసుకుంటే,

నోటి క్యాన్సర్ ముప్పును నివారించవచ్చు.గమనిక: ఈ సమాచారం సాధారణ అవగాహన కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్యలపై మీకు సందేహాలు ఉంటే, దయచేసి వైద్య నిపుణులను సంప్రదించండి.

# రోజూ ఈ జ్యూస్ తాగండి..

## వంద ఆరోగ్య ప్రయోజనాలు పొందండి





మనకు అనేక రకాల పండ్ల జ్యూస్ తెలుసు కానీ గోధుమ గడ్డి జ్యూస్ లో ఉన్న పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ పండ్ల జ్యూస్ లో కూడా లభించవు. వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా గోధుమ గడ్డి జ్యూస్ మన శరీరానికి ఎంతగా ఉపయోగపడుతుందో ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. రోగ నిరోధక వ్యవస్థను అభివృద్ధి పరచడానికి సహాయ పడే మిటమిన్లు ఉన్నాయి..గోధుమ గడ్డి జ్యూస్ తో బోలెడు ఆరోగ్యం

గోధుమ గడ్డి జ్యూస్ కోలాజెన్ ఉత్పత్తిని మెరుగు పరుస్తూ యవ్వనంగా ఉండటానికి దోహదప౦డుతుంది. మొహం పై మొటిమలు రాకుండా పోరాడుతుంది.ఈ జ్యూస్ లో ఉన్న పోషకాలు జీర్ణ ఎంజైమ్ ల ఉత్పత్తిని మెరుగుపరుస్తూ ఆహారంలోని పోషకాలను శరీరానికి అందించడానికి ఉపయోగపడుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలిగిస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.గోధుమగడ్డి జ్యూస్ యొక్క అతి ముఖ్యమైన ప్రయోజనాలలో రక్తంలో షుగర్ ని తగ్గించడానికి దోహదపడుతుంది. మధుమేహం ఉన్నవారికి ఉపయోగంగా ఉంటుంది. గోధుమ గడ్డి జ్యూస్ ని క్రమం తప్పకుండా తీసుకోవడం వలన ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ని పూర్తిగా కరిగిస్తుంది.గుండె సంబంధిత వ్యాధులను గోధుమ గడ్డి జ్యూస్ తో చెక్ పెట్టొచ్చు. క్రమం తప్పకుండా జ్యూస్ తాగినట్లయితే కొలెస్ట్రాల్ ను కొంత కంట్రోల్ చేసుకునే గోధుమ గడ్డి జ్యూస్ పనిచేస్తుంది.రోగ నిరోధక శక్తికి గోధుమ గడ్డి జ్యూస్ పని వలన బాగా ఒత్తిడికి గురయ్యే వారికి ఒత్తిడిని తగ్గించడానికి ఈ జ్యూస్ ఒక మెడిసిన్ లాగా పని చేస్తుంది. రోగ నిరోధక శక్తిని బలోపేతం చేయడంతో అంటువ్యాధులు కానీ ఏ ఇతర వ్యాధులు సోకకుండా ఈ జ్యూస్ మన శరీరంలో నిరంతరం పోరాడుతుంది. నెలసరి సమయాల్లో మహిళలకు అధిక రుతుస్రావం సమస్యను తగ్గించటానికి గోధుమ గడ్డి జ్యూస్ ఉపశమనం కలిగిస్తుంది.గోధుమ గడ్డిని ఇంట్లోనే పెంచుకోండిలాచిన్న చిన్న మట్టి పాత్రలు లేదా ఖాళీ డబ్బాలలో చెక్కపొట్టు, వరిపొట్టు ,ఎర్రమట్టి మూడు కలిపి ఒక పాత్రలో వేసి కలిపిన మిశ్రమం పైన గోధుమలు చల్లి మట్టి వేసి, మట్టి తడిసేంతవరకు వాటర్ పోసి ఉదయాన్నే పాత్రలను సూర్యరశ్మికి పెట్టి మధ్యాహ్నం నుండి కొద్దిగా చల్లటి ప్రాంతంలో పెట్టుకున్నట్లైతే 15 రోజుల నుండి 20 రోజుల ప్రాంతంలో గోధుమ గడ్డి జ్యూస్ చేసుకోవడానికి అనువుగా పెరుగుతుంది. తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి!గోధుమ గడ్డి జ్యూస్ చేసుకోండిలాఈ సమయంలో పెరిగిన గడ్డిని కాండం వరకు కోసుకొని గడ్డిని చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కట్ చేసిన గడ్డిని మిక్సీ గిన్నెలో వేసి గడ్డి తో పాటు కొద్దిగా వాటర్ కలిపి జ్యూస్ చేసుకొని వాటర్ కలిపిన జ్యూస్ లో పొడి పిప్పిని తీసివేసి ఆ విధంగా రోజు గోధుమ గడ్డి జ్యూస్ తీసుకోవడం వల్ల ఇంకా మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి..అయితే రోజు జ్యూస్ తాగాలి అనుకునేవారు రెండు మూడు పాత్రలో గోధుమ గడ్డిని పెంచుకున్నట్లయితే గడ్డి లేతగా ఉన్నప్పుడే ముదిరిపోక ముందే గడ్డి కోసుకొని జ్యూస్ చేసుకుంటే బోలెడన్ని ప్రయోజనాలు ఉంటాయి.

# కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చెన్నారావుపేట సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ



**చెన్నారావుపేట: 29 మార్చి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ చింత కింది వంశీ శనివారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి నర్సంపేట నియోజకవర్గంలోని రాజకీయల గురించి చర్చించారు.రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ చేయబోయే కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు.రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న యువ నాయకులు వంశిని కేసీఆర్ అభినందించారు.

# నూతన ఎమ్మెల్సీకి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన కంచర్ల వెంకటేశ్వర రెడ్డి, జాలచిన సత్తయ్య యాదవ్



**గుర్రంపోడు :మార్చ్ 29,**
:ఇటీవల ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ గా ఎన్నికైన నల్లగొండ డీసీసీ అధ్యక్షులు, కేతావత్ శంకర్ నాయక్ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి మరియు గుర్రంపోడు మండల యాదవ మహాసభ మండల అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య యాదవ్ నల్లగొండ లో మంత్రి క్యాంపు కార్యాలయం లో ఏమ్మెల్సీ ని శాలువా తో సత్కారించి, పూల బొకే తో హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టు యాకూబ్ జానీ హార్ధిక దేహానికి నివాళులు అర్పిస్తున్న గార్ల మండల జర్నలిస్టులు

**అంతిమ సంస్కారాల కోసం సహాయంగా రూ.6వేలు అందజేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) గార్ల మండలశాఖ**



**గార్ల:మార్చి 29, :**అనేక సంవత్సరాలపాటు జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగి, ఇటీవల వివిధ కారణాలతో వృత్తికి దూరంగా ఉంటున్న జర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబానికి అండగా ఉంటామని టియుడబ్ల్యూజే (ఐజెయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో గతంలో ఓ..ప్రముఖ పత్రికలో జర్నలిస్ట్ గా పనిచేసిన యాకూబ్ జాని మృతిచెందగా శనివారం గార్లకు వెల్లి ఆయన మృతదేహం వద్ద టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ స్థానిక జర్నలిస్ట్ లతో కలిసి నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. జర్నలిస్ట్ గా అనేక సంవత్సరాలు పనిచేసినప్పటికీ పేదరికంతో ఇబ్బంది పడుతున్న యాకూబ్ జాని కుటుంబానికి అంత్యక్రియల కోసం అత్యవసరసహాయంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) గార్ల మండలశాఖ పక్షాన 6వేల రూపాయలను గార్ల పండగ జర్నలిస్ట్ లు అందజేసారు.ఈ సందర్భంగా ఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్ట్ యాకూబ్ జాని కుటుంబ పరిస్థితిని,పక్కాగృహం, పెన్షన్ సౌకర్యం అందేలా ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్తామని, ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయం అందేలా చూస్తామన్నారు. స్వంత ఇల్లు కూడా లేని పరిస్థితిలో యాకూబ్ జాని కుటుంబం ఉండడం బాధాకరమని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల జర్నలిస్టులందరూ పాల్గొన్నారు.

# ఈనెల 29 నుంచి ఈ రాశులకు ఏడు తరాల ఐశ్వర్యం

దాదాపు మూడు దశాబ్దాల తర్వాత శనివారం రోజు శని అమావాస్య వచ్చింది. నవగ్రహాల్లో కీలకమైన శనిభగవానుడు చేసిన కర్మల ప్రకారం ఫలితాలను ప్రసాదిస్తాడు. నిజాయితీగా ఉంటే అంతకు రెట్టింపు ఫలితాలను, చెడు కర్మలు చేస్తే అంతకు మూడు రెట్లు ఎక్కువగా ఫలితాలను ఇస్తాడు. ఈరోజు కుంభరాశి నుంచి మీనరాశిలోకి ప్రవేశించిన శనిదేవుడు రెండున్నర సంవత్సరాల సమయం ఇదే రాశిలో ఉంటాడు. శని రాశిని మార్చడంతోపాటు సూర్యగ్రహణం, శని అమావాస్య లాంటి పరిణామాలన్నీ సంభవించడంతో కొన్ని రాశులకు అదృష్టం పండుతోందని చెప్పొచ్చు. పలువిధాలుగా వారికి అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతున్నాయని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు.

తులా రాశిప్రత్యర్థుల నుంచి ఎదురవుతున్న సమస్యలన్నీ తగ్గిపోతాయి. వ్యాపారస్తులకు మంచి పురోగతి ఉంది. లాభాలను పొందుతారు. ఒకరకంగా ఈ రాశివారికి శనిదేవుడు మంచి



యోగాన్ని కల్పిస్తున్నాడు. ఈ రాశి ఆరో ఇంట్లోకి శని ప్రవేశిస్తున్నాడు. దీనివల్ల విద్యార్థులు చదువులో రాణిస్తారు. పోటీపరీక్షల్లో విజయాన్ని అందుకుంటారు.ఎదుటి వ్యక్తుల నుంచి మంచి గౌరవాన్ని అందుకు ంటారు. జీవితంలో అభివృద్ధి చెందు తారు. ఆర్థికంగా ఎదుగడానికి మంచి అవకాశాలు తలుపు తడ తాయి. చేపట్టే ప్రతి పనిలోను విజయాన్ని సాధిస్తారు. డబ్బు అనేది పలు మార్గాలద్వారా మీ దగ్గరకు చేరుతుంది. సమాజంలో కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి.కర్కాటక రాశిఈ రాశి వారి జీవితంలో మంచి మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కొంతకాలంగా పనులు ప్రారంభమై పూర్తికాకుండా ఉండిపోయిన పనులన్నీ ఈ సమయంలో పూర్తవుతాయి. ఆదాయంలో పెరుగుదల ఉండి సంపద పెరుగుతుంది. తద్వారా మనశ్శాంతిని పొందుతారు. మీ కోరికలన్నీ నెరవేర్చుకుంటారు. అదృష్టం తోడుండటంవల్ల అన్ని పనులు పూర్తిచేయగలుగుతారు. మంచి సామర్థ్యాన్ని పొంది సమాజంలో గౌరవాన్ని అందుకుంటారు.

కన్యా రాశిశనిదేవుడు ఈ రాశివారి ఏడో ఇంట్లోకి ప్రవేశిస్తున్నాడు. సమాజంలో గౌరవాన్ని అందుకుంటారు. హోదా పెరుగుతుంది. అలాగే కీర్తిప్రతిష్టలు కూడా కలుగుతాయి. ఉద్యోగంలో విజయం సాధిస్తారు. ఆర్థికంగా మంచి లాభాలున్నాయి. ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో అన్ని పనులు పూర్తిచేయగలుగుతారు. కుటుంబ సభ్యులంతా కలిసి విహార యాత్రకు వెళతారు.

ఆదివారం, మార్చి 30, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: రాజ్ కుమార్ రెడ్డి
### మహిళా పారిశుధ్య కార్మికులకు, చీరల పంపిణీ



**ఎల్బీనగర్: మార్చి 29** :మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఉగాది పండుగను పురస్కరించుకుని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీ.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ సాగర్ కాంప్లెక్స్ లో పని చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు సాగర్ కాంప్లెక్స్ కమ్యూనిటీ హాల్ వద్ద శనివారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో, హైదరాబాద్, తదతర ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులకు స్వెట్టర్లను, చీరలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేయడం అభినందనీయమని మహిళా పారిశుధ్య కార్మికులు అన్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ సేవారంగంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ బి.బాలకృష్ణ, అధిక సంఖ్యలో మహిళా పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గురు మంత్రం అనుకుంటే మనసుకు శాంతి విశ్వాసం ఉంటుంది

**పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్**



**బాన్సువాడ: మార్చ్ 29,** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల తడ్కోల్ గ్రామంలో హనుమాన్ మందిర్ దగ్గర హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున డాక్టర్" సద్గురు బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్యగిరి %డ% దెగల్ మాడి ఆశ్రమ పిఠధిపతి) గ్రామం. కుప్పానగర్, మండలం ఝరాసంగం, జిల్లా సంగారెడ్డి ప్రవచన కార్యక్రమం నిర్వహించారు.డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేస్తూ... జీవితంలో మొదటి గురువు తల్లి, కన్నతల్లిని ఎప్పుడూ కూడా చెడు మాటలు అనకూడదు దూషించకూడదు. తల్లితండ్రులు మొదటి గురువులు వాళ్లు మనకు ప్రత్యక్షంగా కనిపించే దైవ స్వరూపులు తల్లితండ్రులకు పట్టేడంత అన్నం పెట్టండి. ఈ జన్మని ఇచ్చిన తల్లిదండ్రుల యొక్క రుణం ఏమి ఇచ్చి తీర్చుకోగలం... కన్నతల్లి కన్నుమూస్తే ఏడుపేందుకు రా.. ఉన్నంతకాలం కాలతో తన్నుడెందుకురా.. కూలి నాలి పనులు చేసి చదువు నేర్చేరా.. చదివి చదివి ఉన్న కొడుకు పదవికేక్కేరా... మన మనసు ప్రశాంతంగా ఉండాలంటే ఏదైనా ఒక గురువు బాటలో ఉండాలి. గురువు అంటే మొదటగా తల్లిదండ్రులు తర్వాత ప్రత్యక్షంగా మనకు బోధించి మన గురించి ఆలోచించే గురువు, అటువంటి గురువుల దగ్గరికి మనం వెళ్ళినప్పుడు శాంతి సమాధానం తోని ఉండాలి, మనం అనుకుంటాం చాలా రోజు ఉంటామని ఈ భూమి పైన ఉన్నన్ని రోజులే భక్తి చేయాలి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ జుక్కల్ నియోజకవర్గం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మండల కేంద్రంలోని సిద్దార్థ హై స్కూల్లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

**విద్యార్థులు నూతన ఆశయాలతో ముందుకెళ్లాలి**
**సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్ రెడ్డి**




**చెన్నారావుపేట: 29 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో శనివారం ఘనంగా ముందస్తు ఉగాది పండుగ వేడుకలను విద్యార్థులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యా యులు కలిసి ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు.అనంతరం ఉగాది వేడుకలపై సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ: ఉగాది పండుగ రోజు విద్యార్థులు కొత్త ఆశలతో ముందుకెళ్లాలని, ఉగాది పచ్చడి ఆరు రుచులతో ఉంటుందని, జీవితంలో సైతం ఆరు రుచుల కష్టం, సుఖం, విజయం, ఓటమి, లాభం, నష్టం తదితర పరిస్థి తులను మానవ జీవన ప్రయాణంలో ఎదుర్కోవడమే జీవితమని తెలిపారు. అలాగే పండుగ ప్రత్యే కతను విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులు నూతన ఆశయాలతో ముందుకెళ్లాలని సూచి ంచారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## విపత్తులు జరిగినప్పుడు ప్రజలు తమను తాను కాపాడుకోవడం ఎలాగో అవగాహన కల్పించిన ఎన్ మాక్ డ్రిల్ నిర్వహించిన ఎన్ డి ఆర్ ఎఫ్



**రంగారెడ్డి జిల్లా : మార్చి 29,**:శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో ఎన్ డి ఆర్ ఎఫ్ టీం ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు, అగ్ని ప్రమాదాలు, వరదలు వంటి సంఘటనలు సంభవించినప్పుడు వారు చేపట్టే సహాయక చర్యలు, ప్రమాదాల నుండి ప్రజలను ఏ విధంగా రక్షించడం జరుగుతుందనే అంశములపై మాక్ డ్రిల్ నిర్వహించారు. భవనాలు కూలిపోయినప్పుడు, కొండచరియాలు విరిగిపడినప్పుడు, వినాశకరమైన వరదలు సంభవించినప్పుడు, తుఫానులు వంటి అనేక విపత్తుల సమయంలో ఎన్ డి ఆర్ ఎఫ్ టీం అద్భుతమైన పని తీరుతో ప్రజలను రక్షించడం జరుగుతుంది. ప్రమాదలు జరిగినప్పుడు ప్రజలు తమను తాము ఏవిధంగా రక్షించుకొని ప్రమాదాల నుండి బయటపడవచ్చునో వివరిస్తూ కలెక్టరేట్ అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ టీం సభ్యులు, కలెక్టరేట్ ఏఓ సునీల్, కలెక్టర్ సిసి జనార్దన్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి గంప శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచ మహాల్ దామరగిద్దలో శ్రీ లక్ష్మి వేంకటాచలపతి, శ్రీనివాసుడు

**వేం పాపాలు,కట తొలగించే,ఈశ్వరుడు**
**భక్తుల కష్టాలు తొలగించే దేవునిగా వేంకటేశ్వర నామంతో**
**ప్రసిద్ధి శ్రీ వేంకటేశ్వరుడు వేంకటేశ్వర**
**అనుబంధం విష్ణువు అవతారం**
**నివాసం వైకుంఠం మంత్రం**
**ఓం నమో వేంకటేశాయ,ఓం నమో నారాయణ**
**ఆయుధములు శంఖం,చక్రం గుర్తులు శ్రీచరణం**
**భర్త / భార్య శ్రీదేవి / లక్ష్మీ / అలమేలు మంగ, భూదేవి**
**వాహనం గరుడ మతం హైందవం**



**సంగారెడ్డి,కంగ్టి,మార్చ్ 29** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని పీఎం దామరగిద్ద గ్రామం సమీపంలోని దట్టమైన అటవి ప్రాంతంలోని ఓ కొండపై వెల సిన కలియుగ దైవంగా వేం - పాపాలు,కట - తొల గించే,ఈశ్వరుడు, దేవుడు.తన భక్తుల కష్టాలను తొలగించే దేవు నిగా వేంకటేశ్వర నామంతో ప్రసిద్ధి చెందాడు.రెండు వందల సంవత్సరాల ప్రసిద్ధి చెందిన పురాతన ఆలయం శ్రీలక్ష్మి వెంక టాచలపతి నివాసాలయం,ఈ ఆలయంలో అనాదికాలం నుంచే నూతన సంవత్సర వార్షికోత్సవంలో భాగంగా ఉగాది సంబరాలు,ఘనంగా నిర్వహిస్తుంటారు.ఈ కార్యక్రమంలో భాగంగానే 2025/03/30, ఆదివారం కలియుగ దైవం నారాయణుడి సన్నిధిలో రాత్రి 9 గంటల నుంచి హరిభక్త పారాయణులు నందు మహారాజ్,సంకీర్తన హరి జాగరణ, 2025/03/31, సోమవారం రోజున బ్రహ్మ ముహూర్తంలో మూడు గంటల నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,మహా పూజ,మహా మంగళ నిరంజనాలు,ద్వాజారోహణం,మహా నివేదనం, అనంతరం ఉత్తర ద్వారా ప్రవేశం, ఉదయం 10 గంటల నుంచి హరిభక్త పారాయణులు కరణ్ గజేంద్ర భారతి మహారాజ్,సంకీర్తన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ అర్చకులు వేద పండితులు,తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరాధించే శ్రీలక్ష్మి వెంకటాచలపతి ఆలయం తెలంగాణ రాష్ట్రంలోని,సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని, కంగ్టి మండల పరిధిలోని పీఎం దామరగిద్ద గ్రామ శివారులోని దట్టమైన అరణ్యంలో ఈ ఆలయం వెలిసిందని ఆ ప్రాంత ప్రజలు,భక్తుల కోరికలు తీర్చే శ్రీలక్ష్మి వెంకటాచలపతి నివాసుడుని కొలుస్తారు.

# ఢిల్లీలో పాపన్న మహారాజ్ నినాదం మారుమ్రోగాలి

**ఢిల్లీకి భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలి**
**జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్**



**మద్నూర్: మార్చ్ 29,** కామారెడ్డి: దేశవ్యా ప్తంగా ఉన్న గౌడులను ఒక తాటిపైకి తెచ్చి వారందరి నోట పాపన్న మహారాజ్ చరిత్రను ప్రచారం చేయించే బృహత్తరమైన బాధ్యత మనందరిదని తెలియజేయడం కోసమే ఈ "పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దినోత్సవం"కార్యక్రమామని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. ఢిల్లీలో ఏప్రిల్ రెండవ తేదీన కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జరిగే కార్యక్రమానికి భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలని పిలు పునిచ్చారు. కామారెడ్డి పట్టణంలోని జై గౌడ ఉద్యమం కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మనం నిత్యజీవితంలో ఎన్నో ఖర్చులు పెట్టి బర్త్డే లు, మ్యారేజ్ డే లు, ఫంక్షన్లో నిర్వహించుకుంటాం. ఖర్చుకు భయపడం.అలాగే గౌడ జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన సర్దార్ పాపన్న మహారాజ్ నినాదం ఢిల్లీలో మారుమరోగించడానికి ఖర్చుకు వెనకాడకుండా దేశవ్యాప్తంగా ఉన్న గౌడులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.
చాలామంది పాపన్న గురించి మనకెందుకులే అని నిర్లక్ష్య వహించే వాళ్ళు కూడా ఉన్నారన్నారు.పాపన్న లేకుంటే గౌడ సమాజానికి గౌరవం లేదన్నారు.పాపన్న లేకుంటే భవిష్యత్తు లేదన్నారు.పాపన్న మహారాజ్ వారసులమని చెప్పేందుకు గర్వపడాలన్నారు.పాపన్న రక్తం గౌడులలో అనువణువునా ఉప్పొంగాలనీ కోరారు.
దేశవ్యాప్తంగా ఉన్న గౌడులంతా జై పాపన్న మహారాజు అనే నినదిస్తుంటే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గౌడ బిడ్డలు ఆనందంతో నృత్యం చెయ్యాలన్నరు.అటువంటి రోజు కోసం ఈరోజు నుండే మొదటి అడుగు ప్రారంభించలన్నారు.పాపన్న మహారాజ్ మరణించలేదని, దేశవ్యాప్తంగా ఉన్న గౌడుల గుండెల్లో సజీవంగా ఉండేలా చేసే ఈ ప్రయత్నానికి గౌడ బిడ్డలందరూ సహకరించి తండోపతండాలుగా కదిలి ఢిల్లీకి రావాలని జై గౌడ్ ఉద్యమం తరుపున పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్ లు పాల్గొన్నారు.

# అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 70వ మహాసభ ఏర్పాటు

**రైతులు సంవత్సరం లోపు వడ్డీ చెల్లిస్తే 40 శాతం దీర్ఘకాలిక రుణాలు క్రాప్ లోన్ కు రాయితీ-చైర్మన్ మురారి రవి**




**చెన్నారావుపేట: 29 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క 70వ మహాసభను శనివారం నిర్వహించారు.ఈ సభను సహకార సంఘం చైర్మన్ మురారి రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ:అప్పులు తీసుకున్న రైతులు సంవత్సరం లోపు వడ్డీ చెల్లిస్తే 70 పైసల వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని, లేదంటే అదనంగా 50 పైసల వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని వన్ సైడ్ సెటిల్మెంట్ కింద 100కి 40శాతం తీసేసి 60శాతం కట్టాలని 70వ వార్షిక మహాసభలో చైర్మన్ మురారి రవి తెలిపారు.శనివారం జరిగిన 70వ వార్షిక మహాసభ సహకార సంఘం యొక్క జమలు ఖర్చులు చెల్లింపులు చదివి సంఘం సీఈవో పులి రమేష్ వెల్లడించారు. అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్దనబోయిన మాట్లాడుతూ: సంఘ అభివృద్ధికి నూతన సభ్యత్వాలు తీసుకోవాలని కోరగా దానికి చైర్మన్ లేచి సభలో తీర్మానం ప్రవేశపెట్టగా అందరూ చప్పట్లతో ఆమోదించారు.సంఘంలో నూతన సభ్యులకు కూడా అప్పులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరగా చైర్మన్ మురారి రవి మాట్లాడుతూ ఈ సంఘ పరిధిలో 20 గ్రామపంచాయతీలు మరియు అనుబంధ గ్రామాల మొత్తం సభ్యుల సంఖ్య 8271 ఉండగా సంఘంలో 1352 మంది రైతులు అప్పు పొందినారని మిగతా నూతన రైతులకు అప్పులు పొందాలంటే సంఘం యొక్క లావాదేవులు సరిగా నడిచేలా రైతులందరూ సహకరించాలని సంవత్సరం ముందే వడ్డీలు చెల్లిస్తే మిగతా రైతులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సిద్ధమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, డైరెక్టర్లు బండి స్వరూప, భూక్య హుస్సేన్, మాదాపూర్ నరసయ్య, అనుముల ఏకాంతం, దొంతర బోయిన కొమ్మాలు, అలవాల శాంతమ్మ, మొగిలి వెంకట్ రెడ్డి, గడ్డాల స్వరూప, ముసుకు ఐలయ్య, అనుముల రవి, మల్లాడి వీరారెడ్డి, సీఈవో పులి రమేష్, స్టాఫ్ అసిస్టెంట్స్ నార్లపురపు ఎల్లయ్య, పరికి అశోక్, సేల్స్ మెన్ కుళ్ళ ప్రవీణ్ కుమార్ మరియు 20 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్బవా దినోత్సవం.వేడుకలు

**టి డి పి రాష్ట్ర ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గుల్లపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో**



**కాగజ్ నగర్:మార్చి 29:**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ లో స్థానిక ఎన్టీఆర్ చౌక్ లో విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను గుళ్ళపల్లి ఆనంద్ ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్, సిర్పూర్ నియోజకవర్గం ఇంచార్జిఆవిష్కరణ చేసారు. అనంతరం కాగజ్ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 43 వ ఆవిర్భావం దినోత్సవంఘనంగా నిర్వహించారు..అనంతరం వారు మాట్లాడుతూ 1982 వ సంవత్సరం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు బడుగు బలహీనవర్గాల అభివృద్దే ధ్యేయంగా పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. అనాడు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపిన మహనీయుడు ఎన్టీఆర్, తెలుగు ప్రజలసంక్షేమం కోసం ఎనలేని పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ . రాబోవు రోజుల్లో తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలో తేవడానికి కృషిచేస్తామని పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చినటువంటి నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేదల ప్రజల కడుపునింపి మహిళలకు ఆస్తిలో సమన హక్కు వాటా ఉండాలని, వృద్ధులకు పింఛన్లు అందజేసిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ కొనియాడారు తెలుగుదేశం పార్టీ ఆంధ్ర పార్టీ కాదు, హైదరాబాదు నడిబొడ్డున పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చిన పార్టీ అని,ఈ పార్టీని తెలంగాణలో మళ్లీ అధికారంలోకి పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి అధ్యక్షాతన,లోకేష్ బాబుగారి సూచనలతో బడుగు బలహీన వర్గాల ప్రజలు మళ్ళీ ఏకమై తెలంగాణలో తెలుగుదేశం పార్టీని అధికారంలో కి తేవడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు చల్లూరి శంకర్, జె దేవేందర్, ఎల్. మధుకర్, ఎలామంచిలి శ్రీనివాస్, సంజీవ్, గులాబ్ రావు, సత్యనారాయణ, రాజేష్, మాకూబుల్, సురేందర్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# ముంబై ఇండియన్స్‌కు ఆ ఛాన్స్ ఉందా



ఐపీఎల్ 2025లో ఇంకో కీలక మ్యాచ్ ముగిసింది. చెన్నై సూపర్ కింగ్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య పోరు దాదాపుగా ఏకపక్షమైంది. చెన్నై సూపర్ కింగ్స్‌పై తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది ఆర్సీబీ. తొలుత బ్యాటింగ్, ఆ తరువాత బౌలింగ్‌లో దుమ్ము దులిపింది. సీఎస్‌కే కట్టడి చేసింది. 50 పరుగుల తేడాతో విజయదుందుభి మోగించింది.శుక్రవారం రాత్రి చెన్నై చెపాక్‌లోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్‌కు దిగిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. కేప్టెన్ రజత్ పటిదార్ టాప్ స్కోరర్. సారథిగా జట్టును ముందుండి నడిపించాడు. 32 బంతుల్లో మూడు భారీ సిక్సర్లు, నాలుగు ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.ఫిల్ సాల్ట్- 32, విరాట్ కోహ్లీ- 31, దేవదత్ పడిక్కల్- 27 పరుగులు చేశారు. చివర్లో టిమ్ డేవిడ్ మెరుపు ఇన్నింగ్ ఆడాడు. సిక్సర్ల మోత మోగించాడు. ఎనిమిది బంతుల్లో మూడు బ్యాక్ అండ్ బ్యాక్ సిక్సర్లు బాదాడు. ఫలితంగా రాయల్ ఛాలెంజర్స్.. తన ప్రత్యర్థి ముందు భారీగా పరుగులు సమకూర్చిపెట్టగలిగింది.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. తడబడింది. విజయాన్ని అందుకోలేక చతికిలపడింది. 146 పరుగుల వద్దే ముగిసిందా జట్టు ఇన్నింగ్. 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 146 పరుగులే చేయగలిగింది. భారీ భాగస్వామ్యాలను నిర్మించలేకపోయారా జట్టు బ్యాటర్లు.జట్టు స్కోర్ ఎనిమిది పరుగుల వద్ద ఉన్నప్పుడు రెండో వికెట్ కోల్పోయిన సీఎస్‌కే ఏ దశలో కూడా కోలుకోలేకపోయింది. వరుసగా వికెట్లను కోల్పోయింది. వెటరన్ బ్యాటర్ మహేంద్ర సింగ్ ధోనీ- రవీంద్ర జడేజా మధ్య ఏర్పడిన 31 పరుగుల భాగస్వామ్యమే అధికం అంటే ఆ జట్టు బ్యాటింగ్ ఎంత పేలవంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఈ విజయంతో ఓ అరుదైన ఘనతను సాధించినట్టయింది ఆర్సీబీకి. చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను మట్టికరిపించడానికి 17 సంవత్సరాలు పట్టింది. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌లో చెపాక్‌లో సీఎస్‌కేను ఓడించింది బెంగళూరు. ఆ తరువాత ఇంకెప్పుడే గానీ విజయం అనేదే దక్కలేదు. దీనికి తాజాగా ఫుల్ స్టాప్ పెట్టింది.అదే సమయంలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. ఇప్పటివరకు ఆడిన రెండింట్లో రెండు విజయాలతో నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేస్నుకంది. 2.266 నెట్ రన్‌రేట్‌ను సాధించింది. తన తదుపరి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఢీకొట్టబోతోంది. ఏప్రిల్ 2వ తేదీన బెంగళూరు చిన్నస్వామి స్టేడియం దీనికి వేదిక.

# ఒక సింహం.. ఇంకో సింహం మీద స్వారీ చేస్తే ఎట్టా ఉంటాదో తెలుసా




ఐపీఎల్ 2025లో ఇంకో కీలక మ్యాచ్ ముగిసింది. చెన్నై సూపర్ కింగ్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య పోరు దాదాపుగా ఏకపక్షమైంది. చెన్నై సూపర్ కింగ్స్‌పై తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది ఆర్సీబీ. తొలుత బ్యాటింగ్, ఆ తరువాత బౌలింగ్‌లో దుమ్ము దులిపింది. సీఎస్‌కే కట్టడి చేసింది. 50 పరుగుల తేడాతో విజయదుందుభి మోగించింది.శుక్రవారం రాత్రి చెన్నై చెపాక్‌లోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్‌కు దిగిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. కేప్టెన్ రజత్ పటిదార్ టాప్ స్కోరర్. సారథిగా జట్టును ముందుండి నడిపించాడు. 32 బంతుల్లో మూడు భారీ సిక్సర్లు, నాలుగు ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.ఫిల్ సాల్ట్- 32, విరాట్ కోహ్లీ- 31, దేవదత్ పడిక్కల్- 27 పరుగులు చేశారు. చివర్లో టిమ్ డేవిడ్ మెరుపు ఇన్నింగ్ ఆడాడు. సిక్సర్ల మోత మోగించాడు. ఎనిమిది బంతుల్లో మూడు బ్యాక్ అండ్ బ్యాక్ సిక్సర్లు బాదాడు. ఫలితంగా రాయల్ ఛాలెంజర్స్.. తన ప్రత్యర్థి ముందు భారీగా పరుగులు సమకూర్చిపెట్టగలిగింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. తడబడింది. విజయాన్ని అందుకోలేక చతికిలపడింది. 146 పరుగుల వద్దే ముగిసిందా జట్టు ఇన్నింగ్. 20 ఓవర్లల్లో ఎనిమిది వికెట్ల నష్టానికి 146 పరుగులే చేయగలిగింది. భారీ భాగస్వామ్యాలను నిర్మించలేకపోయారా జట్టు బ్యాటర్లు.జట్టు స్కోర్ ఎనిమిది పరుగుల వద్ద ఉన్నప్పుడు రెండో వికెట్ కోల్పోయిన సీఎస్‌కే ఏ దశలో కూడా కోలుకోలేకపోయింది. వరుసగా వికెట్లను కోల్పోయింది. వెటరన్ బ్యాటర్ మహేంద్ర సింగ్ ధోనీ- రవీంద్ర జడేజా మధ్య ఏర్పడిన 31 పరుగుల భాగస్వామ్యమే అధికం అంటే ఆ జట్టు బ్యాటింగ్ ఎంత పేలవంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఈ విజయంతో ఓ అరుదైన ఘనతను సాధించినట్టయింది ఆర్సీబీకి. చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను మట్టికరిపించడానికి 17 సంవత్సరాలు పట్టింది. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌లో చెపాక్‌లో సీఎస్‌కేను ఓడించింది బెంగళూరు. ఆ తరువాత ఇంకెప్పుడే గానీ విజయం అనేదే దక్కలేదు. దీనికి తాజాగా ఫుల్ స్టాప్ పెట్టింది.ఈ గెలుపు తరువాత సోషల్ మీడియాలో మీమ్స్ పోటెత్తాయి. చెన్నై సూపర్ కింగ్స్‌కు చురకలు అంటిస్తూ వందల పోస్టులు పెడుతున్నారు ఆర్సీబీ అభిమానులు. ఒక సింహం మరో సింహం మీద స్వారీ చేసిందంటూ కామెంట్స్ చేస్తోన్నారు. ఈ రెండు జట్ల అఫీషియల్ ఎంబ్లమ్‌లో సింహం ఉన్న విషయం తెలిసిందే.

# బోణీ కోసం పొట్టేళ్ల పోట్లాట.. గెలుపు రుచి చూసేదెవరో




ఐపీఎల్ 2025లో ఇవాళ బోణీ కోసం రెండు పొట్టేళ్ల మధ్య పోరు జరగనుంది. ఆడిన చెరో మ్యాచ్‌లో ఓడిన గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్.. రెండు టీమ్స్ ఇవాళ తాడోపేడో తేల్చుకోనున్నాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్‌లో గెలుపు రుచి చూడాలని ఇరు జట్లు పంతంతో ఉన్నాయి. విజయంతో గాడిన పడి పాయింట్స్ టేబుల్‌లో తమ స్థానాన్ని మెరుగుం ర్చుకోవాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో గుజరాత్-ముంబై జట్ల బలాబలాలు ఎలా ఉన్నాయి.. రికార్డులు ఏం చెబుతున్నాయి.. నెగ్గేదెవరు అనేది ఇప్పుడు చూద్దాం..బలాలుజిగుజరాత్: ఈ టీమ్‌లో సాలిడ్ బ్యాటర్లు ఉన్నారు. సాయి సుదర్శన్, శుబ్‌మన్ గిల్, జోస్ బట్లర్, రూథర్‌ఫోర్డ్ రూపంలో సిచ్యువేషన్‌కు తగ్గట్లు ఆడే ప్లేయర్లు ఉన్నారు. వీళ్లంతా లాస్ట్ మ్యాచ్‌లో రాణించారు. బౌలింగ్‌లో సాయి కిషోర్ మంచి టచ్‌లో ఉన్నాడు.ముంబై: ఈ జట్టు బలం కూడా బ్యాటింగే. రోహిత్ శర్మ, రియాన్ రికల్టన్, విల్ జాక్స్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ రూపంలో టాప్ క్లాస్ బ్యాటర్లు టీమ్‌లో ఉన్నారు. కానీ ఫస్ట్ మ్యాచ్‌లో ఒక్కరు కూడా రాణించలేదు. తమదైన రోజున అంతా ఒక్కచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చే సామర్థ్యం ఉన్న ఈ బ్యాటర్లు ఫామ్‌లోకి వస్తే ప్రత్యర్థికి దబిడిదిబిడే. బౌలింగ్‌లో విఘ్నేశ్ పుతుర్ రూపంలో సెన్సేషనల్ స్పిన్నర్ దొరికాడు. అతడితో పాటు ఇతర బౌలర్లూ చెలరేగాలని ముంబై అభిమానులు కోరుకుంటున్నారు.

బలహీనతలుజిగుజరాత్: ఈ జట్టు బౌలర్లు తొలి మ్యాచ్‌లో సరిగ్గా బౌలింగ్ చేయలేదు. సిరాజ్, రబాడతో పాటు రషీద్ ఖాన్, ప్రసిద్ధ్ కృష్ణ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అదే ఆ టీమ్‌కు మైనస్‌గా మారింది. బౌలింగ్ వైఫల్యం నుంచి ఎంత త్వరగా బయటపడితే జీటీకి అంత మంచిది.ముంబై: ఈ టీమ్‌కు బ్యాటింగే బలం, బ్యాటింగే వీక్‌నెస్‌గానూ కనిపిస్తోంది. రోహిత్ ఇంకా టచ్‌లోకి రాలేదు. జాక్స్, రికల్టన్ తొలి మ్యాచ్‌లో ఫ్లాప్ అయ్యారు. యువ ఆటగాడు రాబిన్ మింజ్ కూడా ఆకట్టుకోలేకపోయాడు. అటు బౌలింగ్‌లో బుమ్రా లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. బౌల్ట్, చాహర్ పరుగులు కట్టడి చేస్తున్నా.. ఆశించిన స్థాయిలో వికెట్లు తీయలేకపోతున్నారు.రికార్డులుజిఈ రెండు జట్ల మధ్య ఇప్పటివరకు 5 మ్యాచులు జరిగాయి. ఇందులో ముంబై రెండింట్లో, గుజరాత్ మూడింట్లో నెగ్గాయి. నరేంద్ర మోడీ స్టేడియంలో ఇప్పటిదాకా ఈ రెండు టీమ్స్ తలపడిన మూడు మ్యాచుల్లోనూ జీటీదే విజయం.మ్యాచ్ అంచనాబ్యాటింగ్,

బౌలింగ్.. ఇలా ఎందులో చూసుకున్నా ముంబై కంటే ప్రస్తుతం గుజరాత్ బలంగా కనిపిస్తోంది. దానికి తోడు రికార్డులు కూడా ఆ టీమ్‌కు అనుకూలంగా ఉన్నాయి. ఫ్యాన్‌బేస్ ఎక్కువ కాబట్టి తప్పక నెగ్గాలనే ప్రెజర్ జీటీ కంటే ఎంఐ మీదే అధికం. వీటన్నింటనీ దృష్టిలో పెట్టుకొని చూస్తే ఇవాల్టి మ్యాచ్‌లో గుజరాత్ గెలవడం ఖాయం.

# కోహ్లీ క్రేజీ డ్యాన్స్.. ఇక వాళ్లకు నిద్రపట్టదు

విజయం.. ఈ మాట విని 17 ఏళ్లు. ఎన్ని జట్లను ఓడించినా సంతోషం లేదు. ఆ చాంపియన్ టీమ్‌ను వాళ్ల సొంతగడ్డపై ఓడించి తీరాలనే పంతం. దశాబ్దంన్నరలో ఎన్నో మారాయి. కానీ వాళ్ల కంచుకోటను మాత్రం బద్దలు కొట్టలేకపోయారు. అయితే దీనంతటికీ శుక్రవారంతో ఎండ్ కార్డ్ పడింది. చెన్నై సూపర్ కింగ్స్‌ను వాళ్ల సొంతగడ్డ చెపాక్ స్టేడియంలో 50 పరుగుల భారీ తేడాతో చిత్తుగా ఓడించింది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. అంతే ఏళ్లుగా వేచిన విజయం రావడంతో టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆనందం పట్టలేకపోయాడు. చిన్న పిల్లాడిలా మారి సెలబ్రేట్ చేసుకున్నాడు.సీఎస్‌కేను వాళ్ల అడ్డాలోనే మట్టికరిపించడంతో కోహ్లీ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నాడు. మ్యాచ్ ముగిశాక అందరు ఆర్సీబీ ఆటగాళ్లను హత్తుకొని తన సంతోషాన్ని పంచుకున్నాడు. డ్రెస్సింగ్ రూమ్‌లోనైతే సహచర ఆటగాళ్లతో కలసి క్రేజీ డ్యాన్స్ స్టెప్స్ వేశాడు కింగ్.




# ఆ మ్యాచ్ రీ-షెడ్యూల్..




ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జియాంట్స్ టీమ్స్ మధ్య ఏప్రిల్ 6వ తేదీన మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే అదే రోజు శ్రీ రామ నవమి కావడంతో కోల్‌కతాలో భారీ ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీంతో సెక్యూరిటీ ఇష్యూస్ తప్పవని, ఫుల్ ప్రొటెక్షన్ కల్పించలేమని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌కు కోల్‌కతా పోలీసులు స్పష్టం చేశారు.


ఈ నేపథ్యంలో షెడ్యూల్‌లో చేంజెస్ చేసింది బీసీసీఐ. ఏప్రిల్ 8వ తేదీన అదే ఈడెన్ గార్డెన్స్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహిస్తామని స్పష్టం చేసింది. దీంతో ఏప్రిల్ 6న డబుల్ హెడర్ స్థానంలో కేవలం సన్‌రైజర్స్ హైదరాబాద్- గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో పైఒక్క మ్యాచ్‌లో తప్పితే ఇతర మార్పులేవీ లేవు. మిగతా మ్యాచులన్నీ యథావిధిగానే షెడ్యూల్ ప్రకారం జరగనున్నాయి

# ఐపిఎల్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు దంపతులు అరెస్ట్



హైదరాబాద్ ఐపీఎల్ ( ఇండియన్ ప్రీమియర్ లీగ్ )జరుగుతున్న నేపథ్యంలో నగరంలో జోరుగా బెట్టింగ్ లు సాగుతున్నాయి. హైదరాబాద్‌లోని హాఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టును మియాపూర్ ఎస్ వో టి పోలీసులు బట్టబయలు చేశారు. హాఫీజ్ పేట లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన ఎస్ ఓటీ పోలీసులు దంపతులను అరెస్ట్ చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ప్రాంతంలో నివసిస్తున్న మాడిశెట్టి అజయ్, అతని భార్య సంధ్య కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా, ఏకంగా 40 లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.పోలీసులు బెట్టింగ్ ముఠాను పట్టుకునే క్రమంలో నిందితుల నుంచి రూ. 55,000 నగదు, బ్యాంక్ ఖాతాల్లో రూ.22 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.. అంతేకాకుండా.. మొత్తం 7 అకౌంట్లను గుర్తించారు. అజయ్ గతంలోనే నాలుగు సార్లు క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో పట్టుబడ్డాడు. గతంలోనూ బెట్టింగ్ లు నిర్వహిస్తూ పట్టుబడి నాలుగు సార్లు అరెస్ట్ అయి జైలుకు వెళ్లినట్లు తెలుస్తుంది. అయినప్పటికీ, మరోసారి బెట్టింగ్ నిర్వహిస్తూ పోలీసులకు దొరికిపోయాడు. పోలీసులు ఈ బెట్టింగ్ ముఠాతో సంబంధమున్న ముగ్గురు ఫంటర్లను అదుపులోకి తీసుకుని, వారిని మియాపూర్ పోలీసులకు అప్పగించారు.

# ధోనీ ముందే సీఎస్కే బౌలర్‌కు వార్నింగ్.. విరాట్ కోహ్లీ ఎలా సీరియస్ అయ్యాడో చూడండి..



ఐపీఎల్ శుక్రవారం సాయంత్రం చెన్నై సూపర్ కింగ్స్, బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య హై వోల్టేజ్ జరిగింది ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పలు ఆసక్తికర సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. బౌలర్ పతిరన వేసిన బౌన్సర్ కోహ్లీ హెల్మెట్‌కు తగలడం, ఆ తర్వాత రెండు బంతులకు కోహ్లీ బౌండరీలు బాదడం తెలిసిందే. ఆ తర్వాత కూడా ఇలాంటి సీన్ ఒకటి కోహ్లీకి ఎదురైంది. సీఎస్కేకు చెందిన బౌలర్ ఖలీల్ అహ్మద్ కోహ్లీకి మధ్య ఈ హై వోల్టేజ్ సీన్ జరిగింది.కోహ్లీ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఖలీల్ అహ్మద్ ఓ షార్ప్ బౌన్సర్ వేశాడు. ఆ బౌన్సర్‌ను కోహ్లీ మిస్సయ్యాడు. దీంతో ఖలీల్.. కోహ్లీకి బాగా దగ్గరగా వెళ్లి కళ్లలో కళ్లు పెట్టి రెచ్చగొట్టేలా చూశాడు. ఆ తర్వాత కోహ్లీ అవుటై పెవిలియన్‌కు చేరాడు. మ్యాచ్ పూర్తయిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు చేతులు కలుపుకునే సందర్భంలో డ్రామా చోటు చేసుకుంది. కోహ్లీకి దగ్గరకు వచ్చిన అహ్మద్ చేతులు కలిపి ఏదో చెప్పడానికి ప్రయత్నించాడు. అయితే కోహ్లీ మాత్రం మెత్తబడలేదు. అతడి చేతులు పట్టుకుని దూరంగా నెట్టేసే ప్రయత్నం చేశాడు. కోహ్లీ వెనుకే ధోనీ కూడా ఉన్నాడు.

కోహ్లీ, అహ్మద్ మాటలను వింటూ ధోనీ సైలెంట్‌గా ఉండిపోయాడు. ఆ తర్వాత కోహ్లీ జడేజాతో మాట్లాడుతున్నప్పుడు కూడా ఖలీల్ అక్కడకు వచ్చాడు. ఆ సమయంలో కోహ్లీ సీరియస్‌గా మాట్లాడుతున్నట్టు నటించి ఖలీల్‌కు వార్నింగ్ ఇచ్చాడు. చుట్టు పక్కల ఉన్న వారందరూ వారి సంభాషణ చూసి నవ్వుకున్నారు. ఖలీల్ కూడా నవ్వుకుని కోహ్లీతో మాట్లాడాడు. తర్వాత ఇద్దరూ చేతులు కలుపుకున్నారు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఐపీఎల్ షెడ్యూల్‌లో సడన్ చేంజ్.. కారణం ఏంటంటే..




క్రికెట్ లవర్స్‌కు మస్తు వినోదాన్ని పంచుతోంది ఇండియన్ ప్రీమియర్ లీగ్. ఒకదాన్ని మించి మరో హైటెన్షన్ మ్యాచులు, లాస్ట్ ఓవర్ థ్రిల్లర్స్, భారీ స్కోర్లు.. వెరసి అభిమాలనులు ఫుల్ ఎంటర్‌టైన్ అవుతున్నారు. చూస్తుండగానే రెండో వారంలోకి అడుగుపెట్టింది క్యాష్ రిచ్ లీగ్. ఈ తరుణంలో ఓ షాకింగ్ న్యూస్. ఐపీఎల్ షెడ్యూల్‌లో సడన్ చేంజెస్ చేసింది భారత క్రికెట్ బోర్డు. అయితే పెద్ద మార్పేమీ కాదు. కేవలం ఒక మ్యాచ్ విషయంలో మాత్రమే మార్పు చోటుచేసుకుందని ఐపీఎల్ నిర్వాహకులు తెలిపారు. ఆ మ్యాచ్ ఏంటి.. ఏయే టీమ్స్ మధ్య జరగాల్సింది.. ఏ తేదీకి పోస్ట్‌పోన్ చేశారు.. అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.. పోస్ట్‌పోన్ జిప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జియాంట్స్ టీమ్స్ మధ్య ఏప్రిల్ 6వ తేదీన మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే అదే రోజు శ్రీ రామ నవమి కావడంతో కోల్‌కతాలో భారీ ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీంతో సెక్యూరిటీ ఇష్యూస్ తప్పవని, ఫుల్ ప్రొటెక్షన్ కల్పించలేమని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌కు కోల్‌కతా పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో షెడ్యూల్‌లో చేంజెస్ చేసింది బీసీసీఐ. ఏప్రిల్ 8వ తేదీన అదే ఈడెన్ గార్డెన్స్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహిస్తామని స్పష్టం చేసింది. దీంతో ఏప్రిల్ 6న డబుల్ హెడర్ స్థానంలో కేవలం సన్‌రైజర్స్ హైదరాబాద్-గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో పైఒక్క మ్యాచ్‌లో తప్పితే ఇతర మార్పులేవీ లేవు. మిగతా మ్యాచులన్నీ యథావిధిగానే షెడ్యూల్ ప్రకారం జరగనున్నాయి. సో, ఫ్యాన్స్ టెన్షన్ పడాల్సిన అవసరం లేదు.

# ఎవరికి నచ్చింది వాళ్లు మాట్లాడుకోండి..



మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎల్2: ఎంపురాన్' ఈ సినిమాలోని పలు సన్నివేశాలు వివాదానికి దారి తీశాయి. దీనిపై తాజాగా చిత్ర రచయిత మురళీ గోపీ స్పందించారు. "ఈ కాంట్రవర్సీ గురించి నేను పూర్తిగా మౌనంగా ఉండాలనుకుంటున్నా. వాళ్లకు నచ్చిన విధంగా అనుకోనివ్వండి. ఒక సినిమాని తమకు నచ్చిన విధంగా ఊహించుకునే హక్కు ప్రతిఒక్కరికీ ఉంది. కాబట్టి.. వాళ్లకు నచ్చిన విధంగా ఊహించుకోనివ్వంచిడి. నేను మాత్రం మౌనంగానే ఉంటాను" అని అన్నారు. అదే విధంగా ఆయన వామపక్ష భావజాలం ఉన్న సంస్థలపైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019లో విడుదలైన 'లూసిఫర్'లో భాగంగా 'ఎల్ 2: ఎంపురాన్' సిద్ధమైంది. స్టీఫెన్ గట్టుపల్లిగా మోహన్‌లాల్, జతిన్ రామ్‌దాస్‌గా టొవినో థామస్, బాబా భజరంగీగా అభిమన్యు సింగ్ నటించారు. ఎన్నో అంచనాల మధ్య గురువారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇందులో పలు సన్నివేశాలు విషయంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తమవు తోంది. 2002లో గుజరాత్‌లో చోటుచేసుకున్న అల్లర్ల నేపథ్యంలో ఇందులో కీలక సన్నివేశాలుగా చూపించారు. అల్లర్ల సమయంలో సయ్యద్ మసూద్ కుటుంబాన్ని ఒక వర్గానికి చెందిన నాయకుడు దారుణంగా హత్య చేయడం.. కొంతకాలానికి అతడే రాజకీయాల్లోకి అడుగుపెట్టడం వంటి అంశాలతో సాగిన ఈ సన్నివేశాలను పలువురు తప్పుపడుతున్నారు. ఒక వర్గాన్ని తక్కువ చేసి చూపించేలా ఈ సీన్స్ ఉన్నాయని కామెంట్ చేస్తున్నారు. పృథ్వీరాజ్ దర్శకత్వాన్ని విమర్శిస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని నిలిపివేయాలని వామపక్ష వాదులు డిమాండ్ చేస్తున్నారు. 'ఎల్2: ఎంపురాన్' కలెక్షన్ల పరంగానూ 48 గంటల్లోనే రూ.100 కోట్లు వసూలు చేసి చరిత్ర సృష్టించిందని టీమ్ పేర్కొంది.

# గుడ్ న్యూస్ చెప్పిన నాగ చైతన్య శోభిత..కంగ్రాట్స్ చెబుతున్న అభిమానులు



అక్కినేని హీరో నాగ చైతన్య, తెలుగు హీరోయిన్ శోభిత ధూళిపాళ డిసెంబర్ 4న వివాహంతో ఒకటైన సంగతి తెలిసిందే. సమంతతో విడాకుల తీసుకున్న తర్వాత శోభిత ధూళిపాళతో నాగ చైతన్య రిలేషన్ మెయిన్‌టైన్ చేశారు.నాగ చైతన్య- శోభిత కలిసి చాలా చోట్ల దర్శనం ఇవ్వడంతో వీరు డేటింగ్‌లో ఉన్నారని అంతా కన్ఫర్మ్ చేసుకున్నారు. అందరూ అనుకున్నట్టుగానే ఈ జంట సైలెంట్‌గా నిశ్చితార్థం చేసుకుని షాకిచ్చారు. వీరి పెళ్లి కూడా చాలా సింపుల్‌గానే జరిగింది.పెళ్లి అనంతరం శోభిత మాట్లాడుతూ ..నాగ చైతన్య భర్తగా రావడం తన అదృష్టమని తెలిపింది.పెళ్లి తర్వాత నూతన జంట టెంపుల్స్ విజిట్ చేశారు. పెళ్లి అనంతరం అటు నాగ చైతన్య తిరిగి తన సినిమాలతో బిజీగా అయిపోగా, ఇటు శోభిత సైతం సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది.పెళ్లి తర్వాత ఇద్దరు తమ తమ సినిమాలతో బిజీగా మారారు.తండేల్ సినిమా విడుదల అయ్యారు.

# ఉపాసన ఎమోషనల్ పోస్ట్... మురిసిపోతున్న మెగా ఫ్యామిలీ



రామ్ చరణ్ – ఉపాసన దంపతుల గురించి అందరికీ తెలిసిందే. మెగా హీరో వారసత్వాన్ని నిలబెడుతూ గ్లోబల్ స్టార్ గా, పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు చెర్రీ. ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది సినిమా చేస్తున్నారు. అలాగే ఉపాసన అపోలో ఆసుపత్రి డైరెక్టర్ గా, ఒక మ్యాగజైన్ నిర్వాహ కురాలిగా, యూట్యూబ్ ఛానెల్ యజమానిగా వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇద్దరూ పలురకాల ఈవెంట్స్ కు హాజరవుతుంటారు. ఉపాసన సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటుంటారు. ఎప్పటికప్పుడు వివిధ విషయాలను అప్ డేట్ చేస్తూ తన ఫాలోవర్స్ తో టచ్ లో ఉంటారు. తన కుటుంబానికి సంబంధించిన అనేక విషయాలను వారితో పంచుకు ంటుంటారు.ట్విటర్ లో షేర్ చేసిన ఉపాసనతాజాగా ఓ ఆసక్తికరమైన పోస్ట్ ను ఉపాసన షేర్ చేశారు. ఈనెల 27వ తెలిసిందే.

# యన్టీఆర్ ఫ్యామిలీకి అచ్చి వచ్చిన మార్చి



విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు యన్టీఆర్ 1982 మార్చి 29వ తేదీన 'తెలుగుదేశం' పార్టీని స్థాపించారు. ఆ నాటి నుంచీ తెలుగునేలపైనే కాదు, కేంద్రంలోనూ పలుమార్లు 'తెలుగుదేశం' పార్టీ కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. ఈ నాటికీ అదే పంథాలో పయనిస్తోంది... తెలుగుదేశం పుట్టినరోజు ఉత్సవాల్లో యన్టీఆర్ ఫ్యాన్స్ మార్చి మాసంతో యన్టీఆర్ కు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మార్చి నెలలో విడుదలైన నటరత్న యన్టీఆర్ తొలి చిత్రం 'పాతాళభైరవి'1951 మార్చి 15న వచ్చిన 'పాతాళభైరవి'తోనే యన్టీఆర్ సూపర్ స్టార్ గా నిలిచారు. యన్టీఆర్ అనగానే చప్పున గుర్తుకు వచ్చేది ఆయన పోషించిన శ్రీకృష్ణ పాత్ర. ఆయన పూర్తి స్థాయిలో శ్రీకృష్ణ పాత్రలో కనిపించిన తొలి చిత్రం 'మాయాబజార్' కూడా 1957 మార్చి 27న జనం ముందు నిలిచింది... అలాగే రామారావు రావణునిగా నటించిన తొలి చిత్రం 'భూకైలాస్'1958 మార్చి 20న వచ్చింది. ఇక యన్టీఆర్ ను శ్రీరామచంద్రునిగా జనం మదిలో నిలిపిన సినిమా 'లవకుశ' తెలుగులోనే తొలి రంగుల చిత్రంగా నిలచిన 'లవకుశ' 1963 మార్చి 29న విడుదలై విజయఢంకా మోగించింది. యన్టీఆర్ నటించిన తొలి కలర్ సోషల్ మూవీ 'దేశోద్ధారకులు'1973 మార్చి 29న విడుదలయింది. నటరత్న కెరీర్ లో మొత్తం 25 చిత్రాలు మార్చి నెలలో విడుదలయ్యాయి. వాటిలో సింహభాగం విజయం సాధించడం విశేషం! ఇలా నటరత్న కెరీర్ లో పలు మైల్ స్టోన్స్ కు మార్చి నెల వేదిక కావడం విశేషం! అలాగే ఆయన 43 ఏళ్ళ క్రితం మార్చి 29న తెలుగు దేశం పార్టీ ఏర్పాటు చేయడం మరింత విశేషంగా నిలచింది.నటరత్న యన్టీఆర్ కే కాదు ఆయన నటవారసులు బాలకృష్ణ జూనియర్ యన్టీఆర్ కూడా మార్చి నెల భలేగా కలసి వచ్చింది. బాలయ్య సలీమ్ గా నటించిన 'అక్బర్ సలీమ్ అనార్కలి' 1978 మార్చి 15న రిలీజయింది. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేక పోయినా సి.రామచంద్ర సంగీతంతో మ్యూజికల్ హిట్ గా నిలచింది. నటునిగా బాలయ్యకు మంచి పేరు సంపాదించింది. యన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత బాలయ్యను సోలో హీరోగా పరిచయంచేస్తూ విడుదలయిన 'సింహం నవ్వింది' మార్చి 3న వెలుగు చూసింది. మరో మహానటుడు ఏయన్నార్ బాలకృష్ణ నటించిన తొలి సినిమా 'భార్యాభర్తల బంధం' 1985 మార్చి 28న విడుదలై విజయం సాధించింది. ఇక 2014 మార్చి 28న ప్రేక్షకుల ముందు నిలచిన బాలయ్య 'లెజెండ్' సినిమా అనూహ్య విజయం సాధించింది. ఈ చిత్రం సౌత్ లోనే అత్యధిక రోజులు ప్రదర్శితమైన సినిమాగా నిలచింది.నందమూరి నటవంశం మూడోతరంలో స్టార్ గా వెలుగొందు తున్నారు జూనియర్ యన్టీఆర్. ఆయనకు కూడా మార్చి నెల అచ్చిరావడం విశేషం! 'స్టూడెంట్ నంబర్ వన్'తో తొలి ఫస్ట్ బిగ్ హిట్ గా నిలచింది.

# చిరు సరసన ఈ సారి ఎవరో..



చిరంజీవి అనిల్ రావిపూడి కలయికలో ఓ సినిమా కుదిరింది. ఇటీవల అనిల్ రావిపూడి చిరంజీవికి ఫైనల్ కథ చెప్పారు. దానికి చిరంజీవి పచ్చజెండా ఊపారు. ప్రీ ప్రొడక్షన్ పనులు మరింతగా జోరందు కున్నాయి. అనిల్ రావిపూడి తనకి అలవాటైన టెక్నీషియన్స్‌తోనే ఈ ప్రాజెక్టు చేయబోతున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే చర్చ మొదలైంది. ఇప్పటిదాకా హీరోయిన్ డిసైడ్ అవ్వలేదు. అయితే ఇప్పటికే పలు పేరు వినిపించాయి. పరిణితి చోప్రా, మృణాల్ ఠాకూర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది. అనిల్ రావిపూడి ఈ కథని భార్యాభర్తలు మధ్య ఎమోషన్ ఉన్న కథగానే రాసుకున్నాడని సమాచారం. 'సంక్రాంతికి వస్తున్నాం'లా ఇది కూడా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని తెలిసింది. భార్యభర్తల కెమిస్ట్రీ ఈ సినిమాలో కీలకమని చిత్ర వర్గాల నుంచి సమాచారం. చిరంజీవి క్యారెక్టర్‌ని ఫ్యామిలీ మ్యాన్‌లా తీర్చిదిద్దారట అనిల్. ఉగాదికి ఈ సినిమాని లాంఛనంగా మొదలు పెడతారు. హీరోయిన్ మిగతా నటీనటులు ఫిక్స్ ఉంటుందని సమాచారం

# కన్నప్ప మరోసారి వాయిదా




మంచు మోహన్ బాబు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప' పలు మార్లు వాయిదా పడి ఎట్టకేలకు ఏప్రిల్ 25న విడుదల అవుతోందని భావించిన ఈ సినిమా ఇప్పుడు మరోసారి పోస్ట్ పోన్ అయ్యింది. ఈ విషయాన్ని చిత్ర కథానాయకుడు మంచు విష్ణు తెలియచేశారు. సినిమాలో కీలకమైన సన్నివేశాలకు సంబంధించిన వి.ఎఫ్.ఎక్స్. వర్క్ పూర్తి కాలేదని, దానిని తాము అనుకున్న విధంగా పూర్తి చేయడానికి మరికొన్ని వారాల సమయం పడుతుందని విష్ణు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రేక్షకుల సహనానికి విష్ణు ధన్యవాదాలు తెలిపాడు. ముందు అనుకున్న తేదీకి సినిమాను తీసుకుని రాలేకపోయినందుకు మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరాడు. తమ సాంకేతిక బృందం మంచి క్వాలిటీతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తోందని, వారి శ్రమకు తగిన గుర్తింపు ఖచ్చితంగా లభిస్తుందనే నమ్మకం ఉందని విష్ణు అన్నారు. కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.మంచు మోహన్ బాబు, మోహన్ లాల్ అక్షయ్ కుమార్ ప్రభాస్, కాజల్ అగర్వాల్, తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంలో మంచు విష్ణు సరసన ప్రీతి ముకుందన్ నాయికగా నటించింది. 'కన్నప్ప' చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేశారు.ఇదిలా ఉంటే... మంచు విష్ణు, అతని సోదరుడు మంచు మనోజ్ మధ్య ఇప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గున మండే పరిస్థితి ఉంది. దాంతో ఆ మధ్య ఓ సందర్భంగా మనోజ్ తాను కీలక పాత్ర పోషిస్తున్న 'భైరవం' సినిమాను 'కన్నప్ప'కు పోటీగా విడుదల చేస్తామని అన్నాడు. మరి ఇప్పుడు 'కన్నప్ప' సినిమా వాయిదా పడిన నేపథ్యంలో 'భైరవం' ఏప్రిల్ 25న విడుదల అవుతుందా లేకపోతే దానినీ పంతం కొద్ది వాయిదా వేస్తారా? అనేది చూడాలి. అయితే మనోజ్ కు అన్న విష్ణుతో వైరం ఉన్నా... 'భైరవం'లో హీరోగా నటిస్తున్న బెల్లంకొండ సాయిశ్రీనివాస్, అతని తండ్రి బెల్లంకొండ సురేశ్ కు మోహన్ బాబుతో సత్ సంబంధాలే ఉన్నాయి. సో... మంచు మనోజ్ కోసం 'భైరవం' సినిమా విడుదల పోస్ట్ పోన్ చేసే అవకాశం ఉండకపోవచ్చునని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

# ఖాకీ- ది బెంగాల్ చాప్టర్ సిరీస్ మెప్పించిందా..




2022లో వచ్చిన నీరజ్ పాండే 'ఖాకీ– ది బీహార్ చాప్టర్ కి సీక్వెల్ లో రూపొందింది 'ఖాకీ– ది బెంగాల్ చాప్టర్ ఏడు ఎపిసోడ్స్ గా రూపొందిన ఈ పొలిటికల్ క్రైమ్ సిరీస్ గతవారం నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఒక్కో ఎపిసోడ్ 50 నిమిషాలకు పైగా ఉన్న ఈ సిరీస్ వీక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూద్దాం సాగోర్ తాలుక్దార్ (రిత్విక్ భౌమిక్), రంజిత్ ఠాకూర్ (ఆదిల్ జాఫర్) కోల్‌కతాలో పేరు మోసిన డాన్ బాఘా (సస్వత చటర్జీ) దగ్గర పని చేస్తుంటారు. బాఘా రూలింగ్ పార్టీకి చెందిన పొలిటీషియన్ బరుణ్ రాయ్ (ప్రసేన్ జీత్ ఛటర్జీ) పనులను చేసి పెట్టడమే కాకుండా అతను చేసే అక్రమ వ్యాపారాలకు అండదండగా ఉంటాడు. ఇదిలా ఉంటే బాఘా అండర్ వరల్డ్ యాక్టివిటీస్ పై దృష్టి పెట్టిన ఐపిఎస్ ఆఫీసర్ సప్తర్షి సిన్హా (పరంబ్రతా ఛటర్జీ) ను బాఘాకు తెలియకుండా సాగోర్, రంజిత్ చంపేస్తారు. దాంతో బాఘా అండర్ గ్రౌండ్ లోకి వెళ్ళవలసి వస్తుంది. అదే అదనుగా సాగోర్, రంజిత్ బాఘా ను దెబ్బతీసి అతని అండర్ వరల్డ్ సామ్రాజ్యాన్ని బరుణ్ రాయ్ అండదండలతో ఏలాలని చూస్తారు. సప్తర్షి స్థానంలో వచ్చిన ఐపిఎస్ అర్జున్ మైత్రా (జీత్) చాకచక్యంగా సాగోర్, రంజిత్ మధ్య వైరం సృష్టిస్తాడు. అర్జున్ మైత్రా రాకతో సి.ఎంను ఆడిస్తూ వచ్చిన బరుణ్ రాయ్ ఆటలకు అడ్డు కట్ట పడిందా? అండర్ వరల్డ్ నుంచి పాలిటిక్స్ లోకి ఎంటరై పాపాలను కడిగేసుకోవాలనుకునే సాగోర్ జీవితం ఎలా మలుపు తిరిగింది. రంజిత్ కు, సాగోర్ మధ్య ఎందుకు చెడింది. బారున్ రాయ్ పొలిటికల్ గేమ్ కు ఎలా ఎండ్ కార్డ్ పడింది? వీటన్నింటికి సమాధానమే ఈ ఇంటెన్స్ పొలిటికల్ క్రైమ్ డ్రామా 'ఖాఖీ– ద బెంగాల్ చాప్టర్'.ఈ సిరీస్ చూస్తున్నంత సేపు ప్రస్తుత రాజకీయాలు ఎలా అసాంఘిక శక్తులతో ఎలా అంటకాగుతున్నాయో తెలియవస్తుంది. ఇందులోని సంఘటనలు దేశంలో ఎక్కడో ఒక చోట చూసినట్లుగా అనిపిస్తుంది. కథతో పాటు కథనాన్ని డీల్ చేసిన విధానం ఆకట్టుకుంటుంది. సిట్ ఆఫీసర్ అర్జున్ మైత్ర గా జీత్ చక్కటి నటనను ప్రదర్శించాడు.

# శివ..శివా.. అరుణాచలంలో అపచారం.. స్టార్ హీరోయిన్ పై భక్తులు ఫైర్



దేశంలోని ప్రముఖ శైవ క్షేత్రాల్లో అరుణాచలం టాప్ ప్లేస్ లో ఉంటుంది. జీవితంలో ఒక్కసారైనా ఆ క్షేత్రాన్ని దర్శించు కోవాలని భక్తులు ఎదురుచూస్తూంటారు. అరుణాచల గిరి ప్రదక్షిణ చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందని కోట్ల మంది భక్తుల భావన. సామాన్య మానవుల నుంచి సెలబ్రిటీల వరకు ఎంతోమంది ఈ ఆలయాన్ని ఆరాధి స్తుంటారు. అలాంటి మహిమాన్వితమైన పుణ్యక్షేత్రంలో ఓ స్టార్ హీరోయిన్ పాడు పని చేశారు. అవును.. నమ్మడానికి ఆశ్చ ర్యంగా అనిపించినా ఇది నిజం.ఎంతో విశేషమైన క్షేత్రంగా అలరారుతున్న అరుణాచలంలో స్టార్ హీరోయిన్ స్నేహ చేయకూడని పని చేశారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న అరుణాచల గిరి ప్రదక్షిణను చెప్పులేసుకుని నడిచారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com